ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 14, డిసెంబర్ 2022 16 పేజీలు



2లో...

# విద్యార్థి దశలోనే సృజనాత్మకతకు పదునుపెట్టాలి

**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 13, ప్రభాతవార్త ః
బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్న దని, తద్వారా విద్యార్థి దశలోనే వారి

## ధృవపత్రాల జారీలో డిజిటల్..

# కీలకం

**ప్రభాతవార్త, ఖమ్మం :** గ్రామాల్లో అభివృద్ధి పనులు, పన్ను వసూలు, జనన, మరణ ధృవపత్రాల జారీ.. ఇలా ఏ చిన్న పనిచేయాలన్నా గ్రామపంచాయతీలో కార్యదర్శుల పాత్ర కీలకం. ఇప్పటికే ఆయా గ్రామపంచాయతీలకు కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యాలను ప్రభుత్వం అందజేసింది. అందులో భాగంగానే అన్ని పారదర్శకంగా జరగడం కోసం డిజిటల్ కీ విధానాన్ని అమలు చేసింది. గతంలో జనన, మరణ ధృవపత్రాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగేవారు. కానీ అలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పుడు డిజిటల్ 'కీ' ద్వారా ఆ సేవలు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

2 లో..

**పారదర్శకత కోసమే డిజిటల్ కీ అమలు**

**ప్రజలకు తప్పనున్న ఎదురుచూపులు**






2లో...

# మాయమైపోతున్న గుట్ట

**- అనుమతులు లేకుండానే తవ్వకాలు**
**- 'వార్త' కథనానికి స్పందించిన అధికారులు**
**- పట్టాభూమిలో తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవు**
**- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు**

పాల్వంచ,- ప్రభాతవార్త:
"ఎలాంటి చలనం లేని వస్తువులను మనం పెట్టిన చోటనే ఉంటాయి.. మరలా మనం వాటిని జరిపితేనే అవి జరుగుతాయి... ఒకవేళ మనం పెట్టిన వస్తువు అక్కడ కనపడటం లేదంటే వేరెవరో ఆ వస్తువును తీసి ఉంటే అది పెట్టిన స్థానంలో కనప డదు..." ఇదంతా ఎందుకు చెప్తున్నామని అను కుంటున్నారా... అసలు విషయం ఏంటంటే అక్కడ పెట్టింది వస్తువు కాదు... ఒక గుట్ట... పెద్ద గుట్టను మాయం చేయడం ఎవరితరం కాదు. అసలు ఎవరూ సాహసించరు. ఆ ఆలోచన కూడా ఎవరికి రాదు... కానీ గుట్టను మాయం చేసేందుకు అక్రమార్కులకు చిటికలో పని అన్నట్లుగా మారింది. ఎవరో గుట్టను పక్కకు జరిపినట్లుగా అనిపిస్తుంది ఈ దృశ్యాన్ని చూసిన



16లో...

# విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలి

**తొలిమెట్టు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్**

## రైల్వే క్రాసింగ్‌కు రూ. 67 కోట్లు డిపాజిట్

**రైల్వే రీజినల్ మేనేజర్‌తో ఇరిగేషన్ అధికారుల చర్చలు**



16లో...

## ఆశ్రమ పాఠశాలలో..

# ఫుడ్ పాయిజన్

**పడమట నర్సాపురం ఆశ్రమ పాఠశాలలో 35 మంది విద్యార్థినులకు అస్వస్థత**
**ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు**

జూలూరుపాడు, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:
మండల పరిధిలోని పడమట నర్సాపురంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో దాదాపు 35 మంది విద్యార్థినులు అనారోగ్యం పాలయ్యారు. సోమవారం రాత్రి 25 మంది విద్యార్థులకు జూలూరుపాడులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. వీరిలో ఎక్కువమంది కడుపునొప్పి వాంతులు విరేచనాలు లాంటి లక్షణాలతోబాధపడుతుండటంతో వైద్యాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది వైద్య సేవలు అందించారు. అనంతరం రాత్రి విద్యార్థినులకు పాఠశాలలకు పంపించారు. మంగళవారం ఉదయం మరో 10 మంది విద్యార్థులు కూడా ఇవే లక్షణాలతో బాధపడుతూ ఉండటంతో ఆస్పత్రికి తరలించి పాఠశాల యాజమాన్యం వైద్యం



2 లో..



# ధృవపత్రాల జారీలో డిజిటల్ 'కీ'లకం

(మొదటి పేజీ తరువాయి..)

జనన, మరణ ధృవపత్రాల జారీలో అవకతవకలకు చోటివ్వకూడదనే మంచి ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'డిజిటల్ కీ' విధానాన్ని అమలులోకి తీసుకురానుంది. మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న తరువాత డిజిటల్ కీ లాగిన్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు చూస్తారు. దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి డిజిటల్ సంతకం చేస్తారు. దరఖాస్తును మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సంబంధిత ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో ధృవపత్రాన్ని నిక్షిప్త పరుస్తారు. తదనంతరం దరఖాస్తుదారులు మీ సేవ కేంద్రాలలో ధృవపత్రం సులభంగా పొందవచ్చు.

ధృవపత్రాల జారీలో జాప్యం లేకుండా...

డిజిటల్ సంతకాల విధానంతో జనన, మరణ ధృవపత్రాల జారీలో అధికారుల జాప్యానికి ఇక తెరపడనుంది. పంచాయతీ కార్యదర్శులు జనన, మరణాలు తప్పనిసరిగా నిర్ణీత సమయంలో నమోదు చేయాల్సిందే. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత మాత్రమే కార్యదర్శి డిజిటల్ సంతకం చేయాల్సి ఉంటుంది. ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకుని రోజుల తరబడి పంచాయతీ కార్యాలయం, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ధృవపత్రం సిద్ధమవ్వగానే దరఖాస్తులను పేర్కొన్న సెల్‌ఫోన్ నెంబర్‌కు సంక్షిప్త సందేశం వస్తుంది. నేరుగా మీ సేవ కేంద్రాలకు వెళ్లి ధృవపత్రం తీసుకుంటే సరిపోతుంది. ఇప్పటి వరకు ఉన్న పాత విధానంలో రికార్డుల్లో రాసి దాని ప్రకారం చేతిరాతతో పత్రాలు ఇచ్చేవారు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధుల అండతో పలువురు అధికారులు ప్రలోభాలకు లొంగి జనన, మరణ ధృవపత్రాలతో జారీ చేసిన ఘటనలు ఉన్నాయి. ఇప్పుడు 'డిజిటల్ కీ' అమలు చేయడం ద్వారా ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టనున్నారు.

# విద్యార్థి దశలోనే సృజనాత్మకతకు పదునుపెట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

సృజనాత్మకతకు పదునుపట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహం అందిస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. స్దానిక ప్రకాశ్‌నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల వేదికగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 3రోజుల పాటు నిర్వహించే రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనను మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు వేదికగా నిలుస్తాయని అన్నారు. చిన్న పిల్లలు అయినా గొప్ప ఆలోచనలతో తమ ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రదర్శనలలో పాల్గొన్నారని మంత్రి ప్రశంసించారు. ఆవిష్కరణలు అనేవి ప్రజల సమస్యలు, అవసరాలు తీర్చేవిగా ఉండాలని అప్పుడే ప్రజలకు ఉపయోగపడటమే కాకుండా ఆవిష్కరణలకు గుర్తింపు వస్తుందన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ప్రజల సమస్యల పరిష్కారానికి సులువైన యాంత్రిక పరికరాలు ఉపయోగపడే విధంగా



ఆవిష్కరణలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.. పుస్తకాల్లో చదివిన మంచి విషయాలను ఆచరణలో పెట్టాలన్నారు. కొత్త కొత్త ఆవిష్కరణలకు ఈ ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ ఉత్సవాల ద్వారా విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ప్రేరణ పొందుతారన్నారు. ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యక దృష్టి పెట్టిందని చైర్మన్ తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... సైన్స్ అనేది ఒక జీవన విధానమని అన్నారు. చేసే ప్రతి చర్యకు శాస్త్రీయ విధానం ఉంటుందని ఆయన తెలిపారు. చేసే పని వల్ల మంచి జరుగుతుందా..? చెడు జరుగుతుందా..? మంచి ఏలా చేయాలనేది సైన్స్ వల్లే తెలుస్తుందన్నారు. సమాజంలో ఇంకా మూఢ నమ్మకాలు, ఆశాస్త్రీయ విధానాలు ఉన్నాయని, వీటిపై అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పిడుగుల వల్ల ఏటా మరణాలు సంభవిస్తున్నాయని, శాస్త్రీయంగా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మరణాలు నివారించ వచ్చని, వీటిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ... సైన్స్ ప్రాజెక్టులతో పిల్లల్లో విజ్ఞానం పెంపొందుతుందని అన్నారు. 3రోజుల సైన్స్ ప్రదర్శన విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, జిల్లా విద్యాధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి బి సైదులు, పాఠశాల ప్రిన్సిపాల్ నక్షత్ర, అదికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాయమైపోతున్న గుట్ట

(మొదటి పేజీ తరువాయి..)

వారికి. ఎవరైనా అసలు గుట్టను తవ్వితే ఏమొస్తుందిలే అనుకుంటారు కదా... కానీ ఆ గుట్టే అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్నాయని చెప్పక తప్పదు. పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామ పంచాయతీలో ఉన్న నర్సమ్మ గుట్ట రోజురోజుకు కరిగిపోతోంది. ఈ రోజు చూసిన గుట్ట మరలా రెండు రోజుల తరువాత వచ్చి చూస్తే దాని ఆనవాలు పూర్తిగా మారిపోతోంది. అయితే కొంతమంది అనుమతులు తీసుకున్నామని చెప్పుకొని పదుల సంఖ్యలో రాత్రి సమయాల్లో యధేచ్ఛగా మట్టి తవ్వకాలు చేసి వేల రూపాయల్లో అమ్ముకుంటున్నారని పలువురు చెప్తున్నారు. అయితే గుట్ట మొత్తం కరిగిపోతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని, అసలు గుట్టను ఏ విధంగా తవ్వకోవాలి, ఏ భాగంలో తవ్వకాలు చేయాలి, ఎంత పరిమాణంలో తవ్వకోవాలనే నిబంధనలు ఉన్నా వాటిని బేఖాతరు చేస్తూ యధేచ్ఛగా గుట్టను తవ్వకొని తమ జేబులు నింపుకుంటున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**- అనుమతులు లేకుండానే తవ్వకాలు**

మాకు అనుమతులు ఉన్నాయి... మమ్మల్ని ఎవరు ఆపలేరనుకొని అక్రమంగా గుట్టను తవ్వుతున్న వారికి మంగళవారం షాక్ తగిలినట్లైంది. ఇన్ని రోజులు అడిగిన వారందరికీ మాకు పర్మీషన్ ఉందని చెప్పుకునే వారి అసలు గుట్టు రట్టైంది. అసలు ఈ గుట్ట పట్టా ల్యాండ్ అయినా దీన్ని తవ్వకునేందుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు నిర్ధారించారు. 'వార్తా' దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన వార్తా కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అందుకు సంబంధించిన పత్రాలు పరిశీలించారు. అయితే ఇది పట్టా భూమి అయినా కానీ తవ్వుకునేందుకు ఎలాంటి అనుమతులు లేవని, ఇక నుంచి ఎలాంటి తవ్వకాలు చేయవద్దని, వెంటనే మీ వద్ద ఉన్న పత్రాలతో తహసీల్దార్ ఎదుట హాజరుకావాలని అధికారులు సూచించారు. అసలు విషయం ఏంటంటే అక్రమార్కులు ఉదయం వేళలో కాకుండా రాత్రి సమయాల్లో ఎక్కువగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. దీన్ని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు..**

వార్తా కథనానికి స్పందించిన అధికారులు మంగళవారం మండలంలోని నర్సమ్మగుట్టను సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఆర్ఐ వివరణ ఇస్తూ... మీ వద్ద ఎలాంటి పేపర్లు ఉన్నా మాకు చూపించండి అని అడిగాము. అసలు ఎలాంటి అనుమతులు లేవు. అక్రమంగానే తవ్వుకుంటున్నారు. నంబర్లు సేకరించాము. ప్రభుత్వ భూమినా, పట్టా భూమినా అని కోర్టులో వివాదంలో ఉంది. ఇది పట్టా భూమి. గుట్టను తవ్వడానికి వీలు లేదు. పేపర్లు తీసుకొని తహసీల్దార్ వద్దకు రావాలని చెప్పాం. అయినా తోలకాలు జరిగితే చర్యలు తీసుకుంటాం. గతంలో ఒక జేసీబీని కూడా పట్టుకున్నాం. గతంలో కూడా తవ్వుతుంటే నిలిపివేశాం. గతంలో కూడా కంప్లైంట్ వచ్చింది. జాయింట్ సర్వే చేశాం. వారికి నోటీసు ఇచ్చాం. తహసీల్దార్‌తో ఈ విషయం గురించి మాట్లాడతాము. తహసీల్దార్ ఎదుట అన్ని పత్రాలు పరిశీలించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటాం.

# ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

(మొదటి పేజీ తరువాయి..)

అందించింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ లూథర్ విల్సన్ ఉదయాన్నే ఆశ్రమ పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. ఈ విషయమై వైద్యాధికారి శ్రీధర్ మాట్లాడుతూ.. కలుషిత నీరు లేదా ఆహారం కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురైనట్లు తెలిపారు. పడమట నర్సాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్రం మోహన్‌రావు, బీఆర్ఎస్ నేత ఖాజా రమేష్ పాఠశాలకు వెళ్లి విద్యార్థులు అనారోగ్యానికి గురికావడం పట్ల వివరాలను తెలుసుకున్నారు. ఎంపీపీ లావుడ్యా సోనీ, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ యదళ్లపల్లి వీరభద్రం, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరసింహారావు, మోదుగు రామకృష్ణ, నాయకులు ఆస్పత్రికి వెళ్లి విద్యార్థినులను పరామర్శించారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం జరగొద్దు

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

అధికారులు అభివృద్ధి పనుల్లో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రామచంద్రాపురంలో నిర్మిస్తున్న వైకుంఠధామం, రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ నిర్మాణం, సిగ్నల్ కాలనీ ప్రాంతంలో రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం వద్ద నిర్మిస్తున్న పాతబస్తీ దావఖానా, కలెక్టర్ కార్యాలయం వెనుక నిర్మిస్తున్న వైకుంఠధామ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వివిధ ప్రాంతాలలో నిర్మాణాలు జరుగుతున్న అభివృద్ధి పనులలో అధికారులు నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమీషనర్ ప్రసన్న రాణి, రంజిత్, డీఈ ఉపేందర్, తహశీల్ధార్ నాగభవాని, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, తదితరులు ఉన్నారు.

# శిథిలావస్థలో నేరేడుపల్లి వైకుంఠధామం..!

## పునరుద్ధరించే అవకాశం ఉందా..?

**శాయంపేట, డిసెంబరు 13 ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా.. అధికారుల బాధ్యతారాహిత్యం.. కాంట్రాక్టర్ల అవినీతి మూలంగా అనుకున్న లక్ష్యం నెరవేరడంలేదు. శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా వైకుంఠధామం నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.12లక్షల నిధులను మంజూరు చేసింది. దాంతో కాంట్రాక్టరన 2018లో పనులు ప్రారంభించి 2021లో పూర్తిచేశాడు. కానీ ఇంతవరకు బాగానే ఉంది.. వైకుంఠధామం ప్రారంభించి సంవత్సరం కాలం గడవకముందే అక్కడ నిర్మించిన గదుల గోడలకు బీటలు ఏర్పడటంతో వైకుంఠధామం నిర్మించిన ఏడాదిన్నర కాకముందే శిథిలావస్థకు చేరడంపట్ల ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోపాటు కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమానాలు పాటించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సిబ్బందిపనిచేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. అందులో భాగంగా గ్రామాల్లో ప్రతి వీధిలో విద్యుత్ పొదుపు చర్యల్లో భాగంగా ఎల్ఈడీ బల్బులు బిగించే కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో రెడ్కో నిబంధనల మేరకు బల్బులు సరఫరా చేయాలని, గ్రామాల్లో ప్రతి వీధుల్లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం బిగించాలని ఈనెల 20వ తేదీలోపు పెండింగ్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయుటకు మండలపంచాయతీ అధికారులు సంబంధిత సిబ్బందితో కోఆర్డినేషన్ చేసుకుంటూ పనులను పర్యవేక్షించి వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామాల వారీగా షెడ్యూల్ కేటాయించి దాని ప్రకారం విధులు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ పనులపై ప్రత్యేక బృందం ఎప్పటికప్పుడు పరనయవేక్షించి నివేదిక సమర్పించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సంబంధిత సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్, డీపీవో వసంత, డీఎల్‌పీవో ప్రార్ధసారథి, సంబంధిత రెడ్కో సిబ్బంది మహేందర్‌రెడినడ, హరిగోపాల్, జిల్లాలోని మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ని నిర్మూలిద్దాం..పర్యావరణాన్ని కాపాడుకుందాం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** భయానకమైన ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిద్దామని..ఆరోగ్యకరమైన పర్యావరణానికి అందరం పాటుపడుదామంటూ ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లెందు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను సిబ్బందితో కలసి స్వయంగా ఏరివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లెందు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరూ చేయిచేయి కలపాలన్నారు. ప్లాస్టిక్ మహమ్మారి వినియోగాన్ని ప్రజలందరూ నిషేధించాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంతో భావితరాలకు పర్యావరణం పరంగా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఇప్పటికే పట్టణాన్ని చెత్తరహితంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 2022-23లో బాగంగా వార్డులన్నింటిని శుభ్రం చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అందులో బాగంగా ముఖ్యంగా ప్లాస్టిక్ అనేదే కనబడకుండా ప్రతి ఒక్కరూ పురపాలకానికి సహాయం అందించాలన్నారు. ఇల్లెందు పుర ప్రజలు ఎంతో ఆలోచనా శక్తిగలవారని వారి సహాయంతోనే ఇల్లెందు పురపాలకం స్వచ్ఛ పురపాలకంగా ముందుకు సాగుతుందని భవిష్యత్తులో సైతం ప్రజలందరూ ఇదే స్ఫూర్తితో సిబ్బందికి సహాయసహకారాలను అందించాలని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా బుధవారం ఇల్లెందు పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమంతో పాటు స్వయంగా ప్లాస్టిక్ చెత్తను ఏరివేసే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ అంకుశ్‌షావళి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పాల్గొననున్నారని తెలిపారు. ఉదయం 12గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని ప్రజలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని ప్లాస్టిక్ పై ప్రజల్లో మరింత అవగాహన కల్పిద్దామని పిలుపునిచ్చారు.

# ఓటు హక్కుతో పాటు దింపే హక్కు రావాలి

- విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యం
- దేశవ్యాప్తంగా రీకాల్ వ్యవస్థ అమలు చేయాలన్నదే ప్రధాన ఎజెండా



**టేకులపల్లి, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగంలో ఓటు హక్కుతో పాటు ప్రజలకు న్యాయం చేయలేని అధికార నేతలను ఓటు హక్కుతో దించే హక్కు కూడా అప్పుడే భారత దేశం అవినీతి నిర్మూలనలో ప్రధమ స్థానం ఉంటుందని తీర్మాన్ మల్లన్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు వివరించే విధానంలో ఆయన చేపట్టిన పాదయాత్ర మంగళవారం టేకులపల్లి చేరుకుంది. టేకులపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన భారత రాజ్యాంగంలో ప్రజలు ఓటుహక్కుతో గెలుపొందిన నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని పదవులు చేపట్టిన పిమ్మట ప్రజా సంక్షేమం మరిచి తమ సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నారని అటువంటి వారిని అదే ప్రజలు ఓటు హక్కుతో అధికారం నుంచి దించే హక్కుకూడా రావాలని అప్పుడే యువత చైతన్యంతో భారత దేశ అభివృద్ధి చేందుతుందని ఆయన న్నారు. అధికారం చేపట్టిన నాయకులను చైతన్యం అయినయువత ప్రశ్నించే తత్వం లేక దేశంలో అవినీతి రాజ్యామేలుతుందని భారత దేశంలో రీకాల్ వ్యవస్థ అమలు అవశ్యకమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో 20శాతం నిధులు ప్రధానంగా విద్యా,వైద్యం కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రెండు శాతం మాత్రమే కేటాయిస్తున్నారని ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే తక్కువని తెలిపారు. ప్రభుత్వంలో ఉన్న ఉద్యోగులు చెప్రాసి నుంచి కలెక్టర్ వరకు సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం తీసుకోవాలన్నారు. అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు,వైద్యశాలలో సౌకర్యాలు మెరుగుపడు తాయని ప్రజలకు సరైన వైద్యం ,విద్యా అందుతాయని తెలిపారు.

**ఆశోక్ హత్యకేసు దర్యాప్తును హైద్రాబాద్‌కు బదిలీ చేయాలి : తీర్మార్ మల్లన్న**

గత రెండు రోజుల క్రితం జరిగిన ధరావత్ ఆశోక్ హత్యకేసు దర్యాప్తును హైద్రాబాద్ బదిలీ చేయాలని తీర్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. మంగళవారం శాంతినగర్ గ్రామానికి వెళ్లిన ఆయన ఆశోక్ కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు తమ కుమారుడి హత్యకేసులో అనేక అనుమానాలున్నాయని తెలిపారు. దీంతో ఆయన వెంటనే తన లీగల్ టీమ్ వారిని సంప్రదించి వారికి తగిన సలహాలు సూచనలు చేశారు. స్థానిక పోలీసులు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు చేశారు. హంతకుడి సోదరి మృతునికి వరుసకు సోదరి అవుతుందని కాని వారి ఇరువురికి పోలీస్ విచారణలో ప్రేమ వ్యవహారం అంటకట్టరాని తెలిపారు. దీనికి సంబంధించి హంతకుడి సోదరి పోలీసులను ప్రశ్నించిన ఫోన్ సంభాషణను వినిపించారు. జిల్లా ఎస్పీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి కేసును విస్పక్షపాతంగా దర్యాప్తు చేసేలా తాను అండగా ఉంటానని వారికి హామి ఇచ్చారు.

## బొమ్మనపల్లి ఏఈగా కన్నయ్య



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలో ఏర్పర్చిన బోమ్మనపల్లి సబ్ స్టేషన్‌కు ఏఈగా పి.బి కన్నయ్య మంగళవారం ఏడీఈ ప్రభాకర్ ముందు బాధ్యతలు సేకరించారు. బోమ్మనపల్లి సబ్ స్టేషన్ ఏర్పాటు నుండి నిన్నటి వరకు టేకులపల్లి సబ్ స్టేషన్ పరిధిలో పనిచేస్తుండగా ప్రభుత్వం నూతనంగా ప్రతి సబ్ స్టేషన్‌కు ఏఈలు ఉండాలని ఆలోచనతో బోమ్మనపల్లి సబ్‌స్టేషన్‌కు ఏఈను కేటాయించారు. ఆనంతరం కన్నయ్య విలేకరులతో మాట్లాడుతూ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారం నిరంతర విద్యుత్ సరఫరా చుసుకొని రైతులకు వినియోగదారులకు అందుబాటులో ఉంటానని అన్నారు.

## 23న్నర క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**ఎర్రుపాలెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** ఖమ్మం టాస్క్‌పోర్ట్ సీఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ప్రత్యేక దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన 23న్నర క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రుపాలెం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో కె నర్సింహారావు తన కోళ్ళ ఫారం వద్ద అక్రమంగా 23న్నర క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారు. విశ్వసనీయ సమాచార మేరకు అక్రమంగా నిల్వ ఉంచిన 23న్నర క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని, అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేసిన కె నర్సింహారావును ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ విషయమై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎర్రుపాలెం ఎస్సై తెలిపారు.

### మంత్రి సత్యవతి ని కలిసిన మల్లిబాబు

**కామేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండలంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడిన నూతన పంచాయితీలకు భవన నిర్మాణాలు, ఐసీడీఎస్ సమగ్ర భవనాలు, అంతర్గత రోడ్లు, బీటీ రోడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు కొరకు రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌ను మహాబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మంగళవారం కలిసి కోరడం జరిగింది. రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ సమగ్ర అబివృద్ధి పథకం ద్వారా నిదులు మంజూరు చేయుటకు హామీ ఇచ్చారని, టీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం గురించి చర్చించడం జరిగిందని, కేసీఆర్ నాయకత్వంలో వర్గాలకతీతంగా కలిసికట్టుగా పార్టీ అభివృద్ధి కార్యాక్రమాలపై దృష్టి సారించాలని సూచించినట్లుగా మల్లిబాబుయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేలోత్ భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బొగ్గులారీ బోల్తా..తప్పిన పెను ప్రమాదం

**మణుగూరు రూరల్,డిసెంబర్ 13 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు-ఏటూరునాగారం ప్రధాన రహదారి బిటిపిఎస్ వెళ్లే మార్గంలో ఇసుక బంకర్ వద్ద బొగ్గులారీ మంగళవారం బోల్తా కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు ఓ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన బొగ్గులారీ మల్లెపల్లి నుండి బిటిపిఎస్‌కు బొగ్గురవాణా చేస్తున్న క్రమంలో ఇసుక బంకర్ సమీపంలో అతివేగంగా బ్రిడ్జిను ఢీకొని బొగ్గులారీ బొల్తా పడింది. ఆ సమయంలో చుట్టు పక్కల వాహనాల రాకపోకలు లేక పోవడంతో పెనుప్రమాదం తప్పింది. లారీడ్రైవర్లకు స్వల్ప గాయాలు అయ్యాయి.

## ఉపాధ్యాయులు సైనికులుగా పని చేయాలి : డీఈవో



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు పాఠశాలలోని పిల్లలందరికీ కనీస భాషా, గణిత సామర్థ్యాలు నేర్పటం తమ ప్రథమ కర్తవ్యంగా భావించి పనిచేయాలని, వారి అంకితభావంతోనే తొలిమెట్టు సాధ్యమవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ అన్నారు. మంగళవారం పలు పాఠశాలల్ని సందర్శించి తొలిమెట్టు అమలుగను పరిశీలించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఇల్లెందు పట్టణంలోని జెబీఎస్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేసే పిల్లల్లో కనీస భాషా సామర్థ్యాలు పెంపొందించాలని తద్వారా మండలాన్ని విద్యాపరంగా ముందంజలో ఉంచాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు ఒక సైనికుడిలా పనిచేసి లక్ష్యాలను సాధించాలని తెలిపారు. అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగరాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ శక్తి మీద పనిచేస్తూ పని చేసిన దానిని ప్రభుత్వం నిర్ధేశించిన స్టూడెంట్ లెర్నింగ్ ట్రాకర్ ఆఫ్ నందు తప్పనిసరిగా నమోదు చేయాలని లేనిచో వారి ప్రగతిని అంచనా వేయడం సాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు సైదులు, సతీష్‌లతో పాటు మండల విద్యాశాఖాధికారి రామ్‌సింగ్, మండల నోడల్ అధికారి టీవీఆర్ఎన్ స్వామి, అన్ని కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**టేకులపల్లి,ప్రభాతవార్త:** మండలంలోని సులానగర్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను మంగళవారం పరిశీలించారు. ఆనంతరం స్టాఫ్ మీటింగ్ నిర్వహించి ప్రతి విద్యార్థి బడికి వచ్చేలా చూడాలని, పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం స్పెషల్ క్లాసులు నిర్వహించాలని, గణితము, సైన్సు, ఇంగ్లీసు సబ్జెక్టులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రోజు స్లీప్ టెస్టులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి సతీష్‌కుమార్, పాల్గొన్నారు.

## మనస్థాపంతో వార్డుసభ్యుడు మృతి

**అశ్వాపురం,డిసెంబర్13,ప్రభాతవార్త.** మనస్థాపంతో వ్యక్తి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన సోమవారం రాత్రి మొండికుంటలో జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలప్రకారం పంచాయతీలో వార్డుసభ్యులుగా కొనసాగుతున్న బలవంతపు సుధీర్,శ్రీలక్ష్మి మొండికుంటలోనే హోటల్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆర్థిక,కుటుంబ కలహాలతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవి. సోమవారం ఇరువురి గొడవ సద్దుమణిగాక,రాత్రి రెండున్నర గంటల సమయంలో సుధీర్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.




## బండారు చంద్రరావు 37వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

కామ్రేడ్ బండారు చంద్రరావు 37వ వర్ధంతి సందర్భంగా జూనియర్ కళాశాల సెంటర్‌లోని బిసిఆర్ స్థూపం వద్ద ఏర్పాటు చేసిన అరుణపతాకాన్ని డా.మిడియం బాబురావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి అధ్యక్షతన జరగగా బిసిఆర్ చిత్రపటానికి జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్‌లు, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్‌లు పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజల కోసం మరణించే వారు వారి ఆశయాల రూపంలో బతికే ఉంటారని, పీడిత ప్రజల విముక్తి కృషి చేసే వారే నిజమైన విప్లవకారులను అన్నారు. రాబోయే కాలంలో అధికారంలో ఏ పార్టీ ఉన్న ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుంటే సీపీయం ఆ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తుందని అన్నారు. భవిష్యత్తులో బండారు చంద్రరావు అమరవీరుల స్పూర్తితో సీపీయం పార్టీ నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ జిల్లా పట్టణ నాయకులు సున్నం గంగా, భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, పీ.సంతోష్, ఎన్.లీలావతి, డి.లక్ష్మి, యు.జ్యోతి, బి.కుసుమ, సి.హెచ్.మాధవరావు, ఫిరోజ్, జీ.లక్ష్మణ్, కోరాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏఎస్పీ రోహిత్‌రాజ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం ఏఎస్పి రోహిత్‌రాజ్ స్థానిక పోలీస్ స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్‌లో వర్టికల్స్ వారిగా అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి 5ఎస్ అమలులో భాగంగా తగిన సూచనలు చేశారు. అదేవిధంగా చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు, సిబ్బంది సక్రమంగా తమ విధులు నిర్వర్తించేందుకుగాను వారికి స్వెటర్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిబద్ధత, సమయస్పూర్తి కలిగి ఉండాలని సూచించారు. ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ ప్రజల



మందలను పొందాలని అన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా నడుచుకుంటూ వారికి న్యాయం కల్పిస్తామనే భరోసా కలిగించాలని సూచించారు. పోలీసు స్టేషన్‌లలో క్రమశిక్షణ, నీతి, నిజాయితీతో విధులు నిర్వహించే వారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. భద్రాచలం సిఐ నాగరాజురెడ్డి, ఎస్సైలు మధుప్రసాద్, శ్రీకాంత్, ట్రాఫిక్ ఎస్సై బీవిఎన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులను పరిశీలించిన ఈఈ తానాజీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు .. మన బడి ద్వారా చేస్తున్న పలు అభివృద్ధి పనులను ఐటిడిఏ ఈఈ తానాజీ మంగళవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించి పరిశీలించారు. మన ఊరు మన బడి పథకం ద్వారా ప్రభుత్వం మొదటి విడతగా 27 పాఠశాలలను గుర్తించి సుమారు రూ.85లక్షల నిధులతో పాఠశాల అభివృద్ధి పనులను ప్రారంభించింది. జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించడంతో ఈఈ దుమ్ముగూడెం మండలంలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. పాఠశాల అబివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆలాగే బట్టిగూడెంలో జరుగుతున్న కల్వర్ట్ పనులను ములకపాడు సబ్ సెంటర్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గొర్సా అశోక్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీలో చేరాడు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు అశోక్‌కుమార్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. దుమ్ముగూడెంలో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఆ పార్టీ నాయకులు ఎం.డీ. జానిపాషా, దామెర్ల శ్రీనివాస్, మోతుకూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయాలి - బీజేపీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల శాఖ కిసాన్ మోర్చా మండల శాఖ ఆధ్వ ర్యంలో మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పిలుపు మేరకు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపుమేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్‌కు వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని రూ.1లక్ష రుణమాఫీని వడ్డీతో సహా ఇవ్వాలని సంపూర్ణంగా రైతుల రుణమాఫీని చేయాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయ్యకపోవటం వలన రైతులు నష్టపోతున్నారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రీమియం చెల్లించి తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసే విధంగా చూడాలి. వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి, తరుగు పేరుతో రైతులను నష్టపరుస్తున్నారు. హమాలీ కూలీల విషయంలో కేంద్ర ప్రభుత్వం వారికి ఇస్తున్న డబ్బులను ఇవ్వక రైతుల వద్ద నుండి వసూళ్ళు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ధరణి పోర్టల్ సమీక్షించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి, రైతులు ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి చెలుపోయిన వెంకన్న, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొర్రెమోచ్చు జయరాజు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి పాండురంగ చారి, మండల కార్యదర్శి గోపి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద ముంపు బాధితుల డిమాండ్లు పరిష్కరించాలి

**-వరద బాధితుల పోరాటానికి సంఘీభావం తెలిపిన సేవాలాల్ సేన**

సారపాక ప్రభాతవార్త:

గోదావరి వరద బాధితులకు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించి, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గోదావరి వరద బాధితుల పోరాట కమిటీ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన 121 రోజులకు చేరుకుంది. మంగళవారం మండల పరిధిలోని రామాపురం సమీపంలో వరద బాధితుల శిబిరాన్ని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్, కోర్ కమిటీ చైర్మన్ ధారవత్ ప్రేంచంద్‌నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ హుస్సేన్ నాయక్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు బాబూలాల్ పవార్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు హరినాయక్ తదితరులు వరద బాధితుల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి



మోరా రవి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ వరదల సమయంలో వరద బాధితులకు మేరక ప్రాంతంలో స్థలాలు సేకరించి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలుగా వరద బాధితులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వరద బాధితుల్లో వృద్ధులు, మహిళలు, గర్భిణీలు, పసి పిల్లల తల్లులు చలికి గజగజ వణుకుతూ జ్వరాల బారిన పడి, పాములు, తేళ్లు, విష సర్పాల మధ్య దిన దినం ఒక గండంగా, అనేక కష్టాలు ఎదుర్కొంటూ ఆందోళన చేస్తున్న దృశ్యం చూస్తే హృదయం చలిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి ఫారెస్టులో కలిపిన 437 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో వరద బాధితులకు నివాస స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకుంటే వరద బాధితుల తరపున అందరినీ కలుపుకొని ప్రత్యేక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజా కృష్ణ, బండ్ల వెంకటేశ్వర్లు, పామరాల లాలయ్య, ఐఎఫ్‌టియు మణుగూరు ఏరియా కమిటీ అధ్యక్షులు మలికంటి రాము, వరద బాధితుల పోరాట కమిటీ నాయకులు ఆర్.లక్ష్మి, వి.జ్యోతి, మమత, సాయి, ముంతాజ్, రమాదేవి, కవిత, వసంత, జీనత్, రఫీ, మంగీలాల్, వరద బాధితులు పాల్గొన్నారు.

# మధిర రైల్వే స్టేషన్‌ను సందర్శించిన రైల్వే డీఆర్‌ఎం

### వాలీబాల్ కోర్టు చిల్డ్రన్ పార్క్‌లను ప్రారంభించిన డీఆర్‌ఎం

మధిర,డిసెంబర్ 13, ప్రభాతవార్త :
సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ అభయకుమార్ గుప్తా మంగళవారం మధిర రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. మధిర రైల్వే స్టేషన్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన వాలీబాల్ కోర్టు షటిల్ కోర్టు, చిల్డ్రన్స్ పార్కులను ఆయన ప్రారంభించారు. పరిసరాల్లో మొక్కలు నాటారు. అనంతరం మధిర రైల్వే స్టేషన్‌లోని 2ప్లాట్ ఫామ్‌లను పుట్ ఓవర్ బ్రిడ్జిలను త్రాగునీరు,మరుగుదొడ్లు, సైకిల్‌స్టాండ్, ఇతర



మౌలిక వసతుల పరిస్థితులను ఆయన అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధిర రైల్వే స్టేషన్‌లో పద్మావతి, సింహపురి, లక్నో, నవజీవన్ రైల్వే రాకపోకల సందర్భంలో మధిరలో హాల్టింగ్ కల్పించాలని, గతంలో కొనసాగిన ప్యాసింజర్ ట్రైన్లను పునరుద్దరించాలని కోరుతూ సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు స్వీమ్మర్స్ అసోసియేషన్ మధిర ప్రయాణీకుల సంఘం తదితరులు డీఆర్‌ఎంకు వినతి పత్రాలను అందజేశారు. వినతిపత్రాలను స్వీకరించిన డీఆర్‌ఎం వాటిపై కనీసం స్పందించకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో రైల్వే ఎస్పిడి చటోపాధ్యాయ ఏడిఈఎన్ అరుణ్‌కుమార్‌శర్మ, ఐఓడబ్ల్యు శ్రీనివాసరావు, సీనియర్ డీఈఎన్ కృష్ణారెడ్డి, ప్రసాద్‌రావు తదితరులు ఆయన వెంట ఉన్నారు. కాగా డీఆర్‌ఎం విజయవాడ నుండి డోర్నకల్ జంక్షన్ వరకు ఉన్న మోటమర్రి, ఖమ్మం స్టేషన్లలో ఆయన పర్యటించారు.

# మర్లపాడులో ఆయుర్వేద వైద్యశిబిరం

మధిర, డిసెంబర్ 13, ప్రభాతవార్త :
మాటూరుపేట పీహెచ్‌సి వైద్యాధికారి డా॥ వెంకటేష్ ఆద్వర్యంలో ఆయుర్వేద వైద్యాధికారి డా॥ పాతూరి శ్రీనివాసరావు, మర్లపాడు గ్రామపంచాయితీలో ఆయుర్వేద వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో ఉన్న వారిని, దీర్ఘకాలిక అనారోగ్యముల వారిని పరిశీలించి ఆయుర్వేద మందులను అందించారు. అనంతరం పాస్టింగ్ బ్లడ్ ఘుగర్, పోస్ట్ లంచ్ బ్లడ్ ఘుగర్ పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించి మందులను అందజేవారు. వైద్యాధికారి వెంకటేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన వారందరూ కచ్చితంగా ష/గర్, బీపీ పరీక్షలు



చేయించుకోవాలని, ఉన్నవారు మందులను వైద్యుల ఆదేశం మేరకు వాడాలని, దినచర్యలో మార్పులు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ పిల్లల దగర నుంచి పెద్దవారి వరకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఒక గంట సేపు వేగవంతమైన నడక, సైకిల్ తొక్కడం, యోగా చేయటం, అవికాశమున్నవారు ముఖ్యంగా ఈత నేర్చుకొని ఈత కొట్టడం వలన, పెద్ద వయస్సు వారు కూడా హుషారుగా ఉంటారని, ఆహారంలో అన్నంను తగ్గించి కూరలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, ఆహారంలో ప్రోటీన్స్ పెంచాలని ఆహారంలో మార్పుల ద్వారా మాత్రమే ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ ఆరోగ్య శిబిరం నందు సిద్దినేనిగూడెం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి పెద్ద నాగిరెడ్డి, గ్రామ సెక్రటరీ లక్ష్మీప్రసన్న దేవి, ఆరోగ్య పర్యవేక్షణ అధికారి భాస్కర్‌రావు, మహిళా ఆరోగ్య కార్యకర్త మరియమ్మ, శోభారాణి, ఆయుర్వేద ఫార్మసిస్ట్ శిరోమణి, ఆశా కార్యకర్త సుభాషిని, గ్రామ పంచాయితీ సిబ్బంది వేల్పుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్దాయి సైన్స్ ఫెయిర్‌లో ముచ్చర్ల, జాస్తిపల్లి విద్యార్ధులకు ప్రశంసలు







కామేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :
ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్ధులు మంగళవారం జిల్లా స్దాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల 8 ఎగ్జిబిట్స్‌ను ఇన్సి పెక్టర్, జవహర్‌లాల్ నెహ్రూ, జాతీయ సైన్స్, మాథ్స్, పర్యావరణ ప్రదర్శన, ఇన్సిపెక్టర్‌ను ఖమ్మం సెంట్ జోసఫ్ స్కూల్‌లో నిర్వహిస్తుండటంతో విద్యార్ధులు పాల్గొన్నారు. క్యూఆర్‌కోడ్స్ టెక్నాలజీ వాడకాన్ని పెంచడం గురించి సీనియర్ విభాగంలో కీర్తిబిందు, జూనియర్ విభాగంలో కంచర్ల లోకేష్, ఉపాధ్యాయుల విభాగంలో పెసర ప్రభాకర్‌రెడ్డి తమ ప్రదర్శనలు ఉంచారు. పర్యావరణ హేతమైన పదార్దాలు అతి తక్కువ ధరలో తయారయ్యే పేదవాడి ఏసీని గణేష్ తయారు చేశారు. ఆరోగ్యం , పరిశుభ్రత మన శరీరంలో ఉన్న వివిధ వ్యవస్ధ లు వాటిని ఆరోగ్యంగా కాపాడుకొనేందుకు చేయాల్సి న బాధ్యతలు విగ్నేష్ చెప్పారు. ఆటోమెటిక్ ఇసుక పిల్టర్‌ను గురించి నజీర్ వివరించారు. కృత్రిమంగా వివిద అంతస్తులతో మట్టిని మల్టిస్టోరీ పిరమిడ్ గార్డెన్‌ని గురించి ఉషశ్రీ వివరించారు. ప్రస్తుత ఆవిష్కరణతో చారిత్రక అభివృద్ధి కరోనా మహమ్మారి వలన చవిచూసిన అనర్దాలు మళ్ళీ మళ్లీ కలుగకుండా ఏలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలో దిరిశ్శాల శృతి వివరించారు. గణిత ఉపాధ్యాయుల నుండి టీఎల్‌ఎం ప్రదర్శన..... అదిక పేపర్ వాడకం వల్ల చెట్లు, అడవులు కొట్టివేయడం వల్ల జరిగే పర్యావరణ నష్టాలు, వాటి పరిరక్షణకై క్యూఆర్ కోడ్స్, టెక్నాలజీ వాడకాన్ని పెంచడం గురించి ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్‌రెడ్డి వివరించారు.

## భక్తి శ్రద్దలతో మహాపడిపూజ

కామేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :
షీర్డి సాయిబాబా మందిరంలో అయ్యప్ప మాలదారుల ఇరుముడి ఉత్స వంను మంగళవారం సాంప్రదాయబద్దంగా గురుస్వాములు మొండ్రు పుల్లయ్య, ఆరుద్రబ్రహ్మం, తాళ్లూరి జనార్ధన్‌ల సారథ్యంలో వైభవంగా నిర్వహించారు. సాయిబాబా ఆలయంలో, అయ్యప్ప పీఠం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర నాగార్జున్ వారి సతీమణి లక్ష్మీ పడిపూజ నిర్వహించారు.

నాగార్జున్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. అంతోటి అచ్చయ్య, ౼ అజ్మీర అర్జున్, ౦ రాయల లక్ష్మయ్య, నాగుబండి హన్మంతరావు, కేశగాని శ్రీనివాస్‌గౌడ్, గురుస్వాములు మొండ్రు పుల్లయ్య, ఆరుద్రబ్రహ్మంలను భక్తులు సత్కరించారు. 41రోజుల పాటు నిత్యాన్నదానం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మొండ్రు మురళి, బందర్, అయ్యప్ప భక్తులు అజ్మీరకుమార్, భూక్యా భాస్కర్ పాల్గొన్నారు.

## కేజీబీవీలో విద్యార్దినీ ఆత్మహత్యయత్నం

కామేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :
కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలోని కస్తూర్బగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్దిని ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా తెలిసింది. విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్దిని బానోత్ రసిత ఈ నెల 5న ఎలుకల మందు తాగింది. వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి ఓ ప్రైవేట్ హాస్పిటల్, మరల వరంగల్ ఎంజీఎంకు చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబద్ గాంధీ ఆస్పత్రికి రిఫర్ చేశారు.

ప్రస్తుతం విద్యార్దినీ ఆరోగ్య పరిస్దితి కొంత విషమంగా ఉన్నట్లు తెలిసింది. విద్యార్దిని ఆత్మఎహత్యాయత్నానికి పాల్పడటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా మంగళవారం కేజీబీవీని పీఆర్టీయు, యుటీఎఫ్ ప్రతినిధి బృందాలు సందర్శించాయి. ఈ సంఘటనకు సంబందించిన వివరాలను ఉపాధానయులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



మధిర, డిసెంబర్ 13, ప్రభాతవార్త :
మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష/డు మిర్యాల రమణ లబ్దిదారులకు అందజేశారు. లబ్దిదారులైన పత్తెపరపు ప్రసన్న (ఇల్లూరు)కు మంజూరైన రూ. 27వేలు చెక్కును మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, పత్తెపరపు సంగయ్య, సర్పంచ్ మదార్ సాహెబ్, షేక్ జహంగీర్, ఆదూరి శ్రీను, మాగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు యూనిఫాం పంపిణీ



బోనకల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :
బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలకు యూనిఫాం మంగళవారం పంపిణీ చేశారు. వైద్యాధికారి డా॥ టి శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జడ్పీటీసీ సుధీర్‌బాబు, ఎంపీపీ కె సౌభాగ్యంలు హజరైనారు. ఆశాలకు 2జతల యూనిఫాం (చీరలు) అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ, ఎంపీపీలు మాట్లాడుతూ... ఆశాల సేవలను కొనియాడారు. ఆశాలు ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలను అందజేయాలని కోరారు. ఆశాలకు ఏలాంటి సమాయ సహకారాలు అవసరమైనవి అందజేస్తామని హామి ఇచ్చారు. బోనకల్ వైద్యాధికారులు, సిబ్బంది సేవలను అభినందించారు. బోనకల్‌కు 30పడకల ఆస్పత్రి అవసరం ఉన్నదని, దాని కొరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా॥ ఎన్ బాలకృష్ణ, సీహెచ్‌వో పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ వితరణ



బోనకల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :
బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన పారుపల్లి నర్సి ంహారావు సోదరి మందడపు భద్రమ్మ, భర్త ఇటీవల కాలంలో మరణించారు. వారి జ్ఞాపకార్ధం వారి కూతురు సమతా రూ. 30వేలు విలువ చేసే కంప్యూటర్‌ను పాఠశాలకు వితరణ చేశారు. మరికొదినద రోజులలో ప్రింటర్ కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికిరణ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రామకృష్ణ, పాఠశాల సిబ్బంది, గ్రామ సర్పంచ్ రవీందర్, గ్రామ పెద్దలు పారుపల్లి నర్సి ంహారావు,పి పుల్లారావు, రంజాన్ అలీ, రామకృష్ణ, అన్నపూర్ణాదేవి తదితరులు పాల్గొన్నారు.




# బీసీ హక్కుల సాధనే లక్ష్యంగా విద్యార్థి, యువజనుల పోరుయాత్ర

**- విద్యా, వైద్యాన్ని జాతీయం చేయాలి**

**- బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్**

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*

బీసీ విద్యార్థులు తమ రాజ్యాంగ బద్ధమైన హక్కుల సాధనే లక్ష్యంగా పోరాటాలు చేయాలని, కొత్తగూడెం సిరులు దేశానికి వెలుగులని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన బీసీ విద్యార్థుల యువజనుల పోరుయాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సబ్బండ వర్గాల ప్రజలు పోరాటం చేసి తెచ్చుకున్న రాష్ట్రం నేడు దగా కోరులైన కుటుంబ సభ్యుల పాలనలో బందీ అయిందన్నారు. తొలిదశ ఉద్యమంలో 369 మంది విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తమ ప్రాణాలను బలిపెట్టారని అన్నారు. అంకినీడు ప్రసాద్, విక్రమ్ గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కనకాల శ్యాం కురుమ, శ్రీనివాస్ యాదవ్, గండిచెరువు వెంకన్నలు పాల్గొన్నారు.



## అనుబోస్‌లో 15న మెగా జాబ్‌మేళా

*పాల్వంచ, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*

స్థానిక పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ నెల 15న టాస్క్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆఫ్ స్కూల్ కంపెనీ మెగా క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుబ్బారావు తెలిపారు. మంగళవారం ప్లేస్‌మెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ రిక్రూట్‌మెంట్‌లో 2021, 2022, 2023 సంవత్సరంలో డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ ఉత్తీర్ణులైన వారితో పాటు చివరి సంవత్సరం విద్యార్థులు కూడా ఈ నియామకాల్లో పాల్గొనవచ్చని అన్నారు. నియామక ప్రక్రియ పూర్తిగా కళాశాల ప్రాంగణంలోనే నిర్వహించనున్నారని, అర్హత సాధించిన వారికి వార్షిక వేతనం రూ.6.50 లక్షలు ఉంటుందని, ఈ మెగా క్యాంపస్ డ్రైవ్ కోసం అనుబోస్‌ను ఎంపిక చేయడం ఆనంద దాయకమని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు కళాశాల సెక్రటరీ భరత్‌కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ అవని, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ క్రాంతి కుమార్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ క్రాంతి కుమార్ 93981112641ను సంప్రదించాలని కోరారు.

## విద్యార్థినులను పరామర్శించిన ఎంపీపీ

*జూలూరుపాడు, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*

మండలంలోని పడమటనర్సాపురం ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను జూలూరుపాడు ఎంపీపీ, బీఆర్‌ఎస్ మండల నాయకులు పరామర్శించారు. వారికి పండ్లు పంపిణీ చేశారు. వైద్యుడితో మాట్లాడి విద్యార్థినుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చౌడం నరసింహారావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యదళ్లపల్లి వీరభద్రం, రామిశెట్టి రాంబాబు, మోదుగు రామకృష్ణ, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పణితి వెంకటేశ్వర్లు, బానోత్ ధర్మ, యూత్ అధ్యక్షుడు గుగులోత్ చంటి, ఉప సర్పంచ్ దేవరకొండ కిరణ్, మిర్యాల కిరణ్, మాదుగుల నాగరాజు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు - టిప్పర్ ఢీ

**- నలుగురికి తీవ్ర గాయాలు**

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*



ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీ కొట్టిన సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... పాల్వంచలోని ఇందిరానగర్ కాలనీ పెట్రోల్ బంక్ వద్ద జాతీయ రహదారిపై ఒక్కసారిగా ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొట్టుకోవడంతో బస్సు ముందున్న అద్దాలు పగిలిపోయాయి. దీంతో బస్సు డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. బస్సు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జైంది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పలువురికి స్వల్పగాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పాల్వంచ పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# కస్తూర్బా బాలికల కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**-బిజెపి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్**

*చర్ల ప్రభాతవార్త:*



చర్ల మండలంలోని లక్ష్మీ కాలనీలో కస్తూరిబా బాలికల పాఠశాలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నక్కా కన్నారావు ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి నాయకులు సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ భద్రాచలం అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్ మాట్లాడుతూ.. కస్తూరిబా బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక బాలికలు ఇబ్బందులకు గురవుతున్నారని, పాఠశాలలో ఇటీవల జరిగిన సంఘటన దృష్ట్యా బాలికల తల్లిదండ్రులు వాళ్ళ పిల్లల్లకు ఎప్పుడు ఏం జరుగుతుందోనని తీవ్ర ఆవేదనకు, భయభ్రాంతులకు గురవుతున్నారని, పాఠశాల ప్రహరీ గోడ ఎత్తు లేకపోవడంతో అర్ధరాత్రులు కొంతమంది ఆగంతకులు, మందుబాబులు ప్రహరీ గోడ దూకి లోపలకి ప్రవేశిస్తున్నారని దీనికి ఉదాహరణగా ఇటీవల జరిగిన సంఘటన నిదర్శనమని వెంటనే ప్రహరీ గోడ ఎత్తు లేదా ప్రహరీ గోడపై రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం పూర్తిగావస్తున్నప్పటికీ ఇంతవరకు నోటు పుస్తకాలు ఏకరూప దుస్తులు పూర్తి స్థాయిలో ప్రభుత్వం సరఫరా చేయలేకపోయిందని, సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానిక అధికారులు చొరవ చూపాలని, సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నా వాటిని ఏర్పాటు చేసుకోలేకపోవడం అధికారులు పనితీరుకి అద్దం పడుతుందని అన్నారు. అలాగే రాత్రి సమయంలో ఈ ఏరియాలో వీధిలైట్లు పని చేసేలా వెంటనే పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకొని కస్తూరిబా కళాశాలపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిందని, విద్యా వాలంటీర్లు లేకపోవడం, అనేక ఉపాధ్యా ఖాళీలు ఉండటం, మండల విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ఏజెన్సీలో పాఠశాల విద్య పూర్తిగా కుంటుపడిందని అన్నారు. పాఠశాలను సందర్శించిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గొంది మొయన్న, కార్యదర్శి ఆలయం సమయ్య, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పణ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విదానాల వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఈ నేపథ్యంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపుమేరకు రైతుల పక్షాన తహసిల్దార్ భగవాన్‌రెడ్డికి కిసాన్‌మోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసిఆర్ 2018 ఎన్నికల మెనీపోస్టులో హామీ ఇచ్చిన విధంగా లక్షరూపాయల వ్యవసాయ రుణమాఫీ హామీని వడ్డీతో సహా సంపూర్ణంగా అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన తెలంగాణలో అమలు చేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తన వంతు ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల్‌భీమా పథాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వలన వేలాది మంది రైతులు తీవ్ర మానసిక శోభకు గురవుతున్నారని, ప్రభుత్వం తప్పిదానికి రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సి వస్తుందని, వెంటనే ధరణిపోర్టల్‌ను సమీక్షించి రైతుల ఇబ్బందులను తొలగించాలని బిజేపీ కిసాన్ మోర్చా రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పాలెం రవీందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా వెంకట్, బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాంనాయక్, గుగులోత్ బాలునాయక్, మాజీ ఎంపీటీసీ వెన్నం వెంకటేశ్వర్లు, బంజారా సర్పంచ్ భూక్యదివ్యశ్రీ, బిజేపీ మండల అధ్యక్షులు సాయి, శ్రీను, బిఎంఎస్ నాయకులు వై.వెంకటేశ్వరరావు, సంగీతరావు, కేసుపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అమలు చేయాలి

**-బీజేపీ కిసాన్‌మోర్చా డిమాండ్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముఖ్యంగా రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తానని చెప్పిన హామీని నెరవేర్చాలని బిజేపీ కిసాన్‌మోర్చా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మంగళవారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కిసాన్‌మోర్చా అధ్యక్షులు తెల్లం చెలపతి, మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి జెట్టి వెంకటరాజులు మాట్లాడుతూ .. 2018 ఎన్నికల మెనిఫెస్టోలో టిఆర్ఎస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్‌భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన పంటను ప్రభుత్వం స్వీకరించాలని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ విధానం వలన అనేకమంది రైతులు మానసిక వేదిక అనుభవిస్తున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల కార్యదర్శి కుర్సం వసంతరావు తదితర నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో ఎమ్మెల్యే ఇంటి పనులా.!

## - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్




కొత్తగూడెం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త: కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను స్థానిక ఎమ్మెల్యే వనమా ఇంట్లో పనులను నిర్వహించేందుకు తరలిస్తుండటం సిగ్గుచేటని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. మంగళవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అసలే సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, చాలా వార్డులు చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ఉన్న సిబ్బంది శాసనసభ్యుడి సేవలో తరించేందుకు వారి ఇంట్లో పని చేసేందుకు 12 మందిని వినియోగించడం, సంబంధిత అధికారులు దగ్గరుండి ఈ తతంగం నడిపించడం పట్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు చెల్లించే పన్నులతో వారికి జీతాలు చెల్లిస్తున్నారని, అంతేకాని ఎమ్మెల్యే జేబులో నుంచి ఇవ్వడం లేదని దెప్పి పొడిచారు. జంట పట్టణాల్లో ఇప్పటికే పారిశుధ్యం పడకేసిందని, తద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పైగా ఆటోలో తరలిస్తున్న సమయంలో కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, శనిగరపు నిరంజన కుమార్, వంగా రవిశంకర్, ఆకుతోట పవన్ కల్యాణ్, మణిసాయిలు పాల్గొన్నారు.




## మైనార్టీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయాలి : యాకూబ్‌పాషా



కొత్తగూడెం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త: నిరుద్యోగ మైనార్టీ యువత కోసం అన్ని జిల్లాల్లో మైనార్టీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం టీఎస్‌పీఎస్‌సీ ద్వారా ప్రకటించిన 9168 గ్రూప్ 4 ఉద్యోగాలతో పాటు పలు ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వెలువడినందున మైనాఈర్ట శాఖ మినహా అన్ని శాఖల వారు స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయడంతో పాటు అభ్యర్థులకు స్టయిఫండ్లు కూడా గతంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. మైనార్టీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసే అంశాన్ని నేటి వరకు ప్రభుత్వం ప్రకటించకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అన్ని జిల్లాల్లో మైనార్టీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసే అంశాన్ని నేటి వరు ప్రభుత్వం ప్రకటించకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అన్ని జిల్లాల్లో మైనార్టీ స్టడీ సర్కిళ్ల ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని, బీసీ సంక్షేమశాఖ వారు ఏ విధంగానైతే కోచింగ్ తీసుకునే అభ్యర్థులకు స్టైఫండ్ చెల్లిస్తున్నారో అదే రీతిలో మైనార్టీ నిరుద్యోగులకు కూడా స్టైఫండ్‌లు చెల్లించాలని సీఎం కేసీఆర్‌ను రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్‌ను లేఖలద్వారా కోరినట్లు తెలిపారు.

## పందుల పెంపకం దారులతో ప్రత్యేక సమావేశం



కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 13 - ప్రభాతవార్త: కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో పందుల పెంపకందారులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ జి.రఘు మాట్లాడుతూ... పట్టణంలో పందులు విచ్చలవిడిగా తిరగడం వల్ల వీధులు అపరిశుభ్రంగా తయారవుతున్నాయని, ప్రజల ఆరోగ్యానికి హానికరమని అన్నారు. వివిధ వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, పందుల పెంపకం దారులు అందరూ ప్రత్యామ్నాయ చర్యలు చూసుకోవాలని సూచించారు. పందుల కోసం ప్రత్యేకంగా షెడ్లను ఏర్పాటు చేసుకొని బయట తిరుగకుండా తగిన చర్యలు చేపట్టాల్సిందిగా తెలియజేశారు. పట్టణంలోని పందుల పెంపకందారులు అందరూ పురపాలక సంఘ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాల్సిందిగా లేనిచో చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకోబడునని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణ, మున్సిపల్ శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.



## కరాటే ఛాంపియన్‌షిప్‌లో త్రివేణి విద్యార్థుల విజయకేతనం

లక్ష్మీదేవిపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:



అశ్వాపురంలో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో త్రివేణి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిం చారు. ఇంటర్నేషనల్ షోటోకాన్ కరాటే డు అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఈ పోటీల్లో సబ్ జూనియర్ కటా ఛాంపియన్ విభాగంలో శ్రీసాయి మనోజ్ఞ, రాంచరణ్, శ్రీహర్ష, సిద్దార్ధ మొదటి స్థానాన్ని, శ్రీమాన్ రెండవ స్థానాన్ని సాధించారు. వీరిని డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పాల్గొని అభినందించారు.

## సెక్యూరిటీ గార్డుల సమస్యలపై ఎస్ఎస్‌వోతో చర్చించిన రజాక్

కొత్తగూడెం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ గార్డుల సమస్యలపై సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డితో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ చర్చించారు. సెక్యూరిటీ గార్డులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై చర్చించారు. ఏరియాలోని సెక్యూరిటీకి సంబంధించి వివిధ రకాల అంతర్గత భద్రతపై, సమస్యలపై సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌తో సుధీర్ఘంగా మాట్లాడారు. వీటన్నింటిపైన సెక్యూరిటీ ఆఫీసర్ సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ సుద్దాల నరసింగం, కుమార్, జనార్ధనర్‌రావు, బాలాజీ, త్రిపాటి చంద్రమోహన్, కుమారస్వామి, పూర్ణచంద్రరావు, మారుతమ్మ, శ్రీనివాస్, రామ సుబ్బారావు, రాజయ్య, కృష్ణయ్య, కవిరాజు, రెహమాన్‌లు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



ములకలపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త : ములకలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ మట్ల నాగమణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పలు శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులకు చదివి వినిపించారు. ఈ సమావేశంలో కోఆప్షన్ సభ్యులు జబ్బార్, ఎంపీటీసీ నూపా సరోజినిలు మాట్లాడుతూ ఆదివాసీలకు సంబంధించిన పోడు భూముల సర్వే సకాలంలో చేపట్టలేదని, సర్వే చేసిన సమయంలోనూ ఫారెస్టు అధికారులు సంతకాలు ఎందుకు పెట్టలేదని సంబంధిత శాఖ డీఆర్‌వో రామును నిలదీశారు. దీనికి ఆయన సమాధానమిస్తూ ఈ విషయం తన దృష్టికి రాలేదని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని చెప్పగా ఎంపీపీ మాట్లాడుతూ అలా అయితే సమావేశానికి మీరెందుకు వచ్చారంటూ నిలదీశారు. సమావేశంలో ప్రతి అధికారి వచ్చినప్పుడే ఆ సమస్య పరిష్కారమవుతుందని ఎంపీపీ అధికారులకు సూచించారు. మండల పశువైద్యాధికారి రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన పశువులకు వైద్యం చేయించుకోవాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారని, రైతుల పశువులకు వారంలో ప్రతి సోమవారం పశువులకు వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, వైద్యం అవసరమైన పంచాయతీని గుర్తించి ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఎంపీవో లక్ష్మయ్య, ఏవో కరుణామయి, వైస్ ఎంపీపీ కొదుమూరి పుల్లారావు, ఆర్ఐ తారాచంద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల ప్రదర్శన

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:



ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సూర్యోదయ స్కూల్ స్టూడెంట్‌లు హెల్మెట్ లేని వారికి గులాబీ పువ్వులు ఇచ్చి వారికి జాగ్రత్తలు చెప్పారు. ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలు అందజేశారు. ప్రిన్సిపాల్ కల్యాణి, డీన్ రామకృష్ణ, టీచర్లు సంపత్, ప్రవీణ్, షాహీన్, సుధతి, చంద్రిక, మంజువాణిలు పాల్గొన్నారు.

# ప్రజల మనిషిపై విమర్శలా ..?

- అనైతిక పొత్తులు, చీకటి ఒప్పందాలు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తారా ..?
- కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కమిటీ




*భద్రాచలం, ప్రభాతవార్త :*
భద్రాచలం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ .. నాలుగు సంవత్సరాల కాలం సోయి లేకుండా నిద్రపోయి నిన్ననే మేల్కొన్న సీపీయం పార్టీ హుటాహుటిన ఒక సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని, శాసనసభ్యులు పొదెం వీరయ్యను విమర్శించే స్థాయి కానీ, అర్హత కానీ లేదని ధ్వజమెత్తారు. విధి విధానాలు లేకుండా నడిచే పార్టీ సీపీయం అని, పైకి సిద్దాంతాల ముసుకువేసుకుని, మొన్నటికి మొన్న జరిగిన మునుగోడు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి తొత్తుగా మారిన పార్టీ సీపీయం కాదా ...? అని ప్రశ్నించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ మాట్లాడుతూ .. సీపీయం పార్టీ కాంగ్రెస్ పార్టీపై, శాసనసభ్యుడు పొదెం వీరయ్యపై మాట్లాడిన మాటల్లో ఒక వంతు కూడా నిజం లేదన్నారు. ఎమ్మెల్యే వీరయ్య ప్రజల తరుపున మాత్రమే కాకుండా సీపీయం పార్టీ తరుపున కూడా పోరాడి సీపీయం మాజీ శాసనసభ్యులు సున్నం రాజయ్య, కుంజ బొజ్జిల స్మారక స్థూపాల ఏర్పాటులో భద్రాచలం పంచాయతీ శాఖ, పోలీసు శాఖలు నిర్మాణంలో ఉన్న వాటిని తొలగిస్తే అధికారులతో దెబ్బలాడి ఆ స్మారక స్థూపాలను దగ్గర ఉండి మరి నిర్మించారని, అంటే మీ నాయకుల స్థూపాలు ఏర్పాటు చేయడం కూడా మీకు ఇష్టం లేకనే విమర్శలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. దళిత బంధు విషయంపై ఎమ్మెల్యే సిఫార్సు అవసరం లేదని విమర్శలు చేస్తున్నారు కానీ గతంలో సున్నం రాజయ్య శాసనసభ్యులుగా ఉన్నప్పుడు సీపీయం నేతలు వారి నాయకుల కొంతమంది పేర్లు ఎమ్మెల్యే లెటర్‌పై రాసి ఇచ్చి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సీపీయం నాయకులకు, కార్యకర్తలకు ఇప్పించుకోలేదా అని ప్రశ్నించారు. శాసనసభ్యుడు వీరయ్యకు మాత్రం దళిత బంధు విషయంలో సిఫార్సు ఉండకూడదా .. ఇదే మీరు చెప్పే న్యాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపుదుర్గాప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, మాజీ గ్రంధాలయ ఛైర్మన్ బోగాల శ్రీనివాస్‌రెడి, బంధం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సర్పంచ్ సోడె చలపతి, సరెళ్ళ వెంకటేష్, ప్రదీప్, రాము, అల్లాడి పాల్‌రాజ్, ఏ.వీ.రావు, ప్రసాద్, సతీష్, పందాల సరిత, తుమ్మల రాని, పుట్ట జానకీరాని, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజా సమస్యలపై పోరాడిన పార్టీ సిపిఐనే

- అధికారం లేకపోయినా కమ్యూనిస్టులు బ్రతికే ఉంటారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*
భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సమావేశం భద్రాచలంలోని అక్షయ్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకోజు సునీల్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా పార్టీని విస్తృత పరచాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల హక్కుల కొరకు పోరాడిన చరిత్ర సిపిఐ దని, కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న లేకపోయినా బ్రతికే ఉంటారని భుర్జువా పార్టీలు అధికారం లేక పోతే విలవిలాడుతారని అదే కమ్యూనిస్టులకు భుర్జువా పార్టీలకు తేడా అని అన్నారు. తెలంగాణలో ఏదో ఒక గొడవలు సృష్టించి, రాష్ట్రంలో ఆదివాసులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు తక్షణమే ఇవ్వాలని, సర్వేల పేరుతో కాలయాపన చేయకూడదని, రేంజర్ శ్రీనివాస్‌రావు హత్యను ఖండిస్తున్నామని, సమాజంలో హత్యలకు తావు లేదని అన్నారు. ఆ పేరుతో ఆదివాసీ, గొత్తి కోయల గ్రామాలు ఖాళీ చేపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆసరా ఫించన్లు డబల్‌బెడ్ రూములు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వివిధ ప్రజా సమస్యలపై ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్ర మోడీ సర్కార్ అన్ని ప్రభుత్వంగా సంస్థలను అమ్మకానికి పెట్టిన ప్రజా స్వామ్యానికి మరింత ప్రమాదం పొంచి ఉందని, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పట్టణాల్లో గ్రామాల్లో మతోన్మాద పోకడలను దేశ వ్యాప్తంగా భాజపా విధానాలను ఎండగడుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, బొల్లోజు అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, ముత్యాల విశ్వనాథం, సారయ్య, పుల్లారెడ్డి, కల్లూరి వెంకటేశ్వరరావు, వై.శ్రీనివాసరెడ్డి, రావులపల్లి రవికుమార్, గుత్తుల సత్య నారాయణ, నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, చంద్రగురి శ్రీనివాసరావు, యార్లగడ్డ భాస్కరరావు, దేవరకొండ శంకర్, కమటం వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, మున్నా, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత జ్యోత్స్నకు ఎంపీ నామా అభినందన



*కొత్తగూడెం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామ సర్పంచ్ సాధు జ్యోత్స్న చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఢిల్లీలోని భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ వారు నేషనల్ విరంగన సావిత్రి బాయి పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు 2022ను అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు నివాసంలో ఎంపీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ నామా, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి సాధు జ్యోత్స్నను శాలువ కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, టెలీకాం అడ్వైజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, వైరా మండల పార్టీ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, గుళ్లపూడి హరికృష్ణ, నామా సేవా సమితి సభ్యుడు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, తాళ్లూరి హరీష్‌బాబు, రేగళ్ల కృష్ణప్రసాద్, దుద్దుకూరి రాజా, గొడ్డేటి మాధవరావులు పాల్గొన్నారు.



# ఆదివాసీలను అభివృద్ధికి దూరం చేయడమే మావోయిస్టు పార్టీ ప్రధాన లక్ష్యం

- ఓఎస్డీ సాయిమనోహర్

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 13 - ప్రభాతవార్తం*



తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఏజెన్సీ ఆదివాసీ ప్రజల అభివృద్దే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అడ్డుకుంటూ అభివృద్ధి నిరోధకులుగా మారి వారికి అన్యాయం చేస్తున్నది మావోయిస్టు పార్టీ కాదా అని ఓఎస్డీ టి.సాయిమనోహర్ తెలిపారు. విద్య, వైద్యం, రోడ్లు లాంటి సౌకర్యాలు ఏజెన్సీ ప్రాంత వాసులకు అందితే తమకు మనుగడ ఉండదని అభివృద్ధి పథకాల కోసం ఉపయోగిస్తున్న సామాగ్రిని, వాహనాలను ధ్వంసం చేయడం తగలబెట్టడం చేస్తున్నది మావోయిస్టు పార్టీ మాట వినని అమాయక ఆదివాసీ గిరిజనులను కిరాతకంగా చంపుతుంది ఎవరు.? వారి కుటుంబాలు, పిల్లలు అనాథులుగా మారడానికి కారణం అవుతుందని మావోయిస్టులు కాదా.? పీఎల్‌జీఏ అని పేరు పెట్టుకొని అసాంఘిక కార్యకలాపాలకు అమాయకపు ఆదివాసీలను తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటుందని మీరు కాదా.? ఇన్ని సంవత్సరాలుగా వీరు చేస్తున్న అకృత్యాల వల్ల ఆదివాసీలకు మావోయిస్టు పార్టీ ద్వారా నష్టమే జరిగింది తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని, వారోత్సవాల పేరుతో తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లోని ఆదివాసీల నుంచి డబ్బులు, నిత్యావసరాలను బలవంతంగా దోచుకొని విలాసవంతమైన జీవితాలను గడుపుతున్న మావోయిస్టు నాయకులారా ఒక సారి ఆత్మ విమర్శ చేసుకోండి. తుప్పు పట్టిన, పనికి మాలిన మీ సిద్దాంతాల ద్వారా ఎలాంటి ఉపయోగం లేదని గ్రహించి, ఇప్పటికైనా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవితాన్ని గడపాలని కోరుతున్నాము.

# రూ. 3,150కోట్లు ఇస్తేనే ఉపకారంకు మోక్షం

## ఖమ్మంలో పీడీఎస్‌యు ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులతో ఛలో కలెక్టరేట్

*ఖమ్మం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*



విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఛలో కలెక్టరేట్ పిలుపులో భాగంగా పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్, పాత బస్టాండ్, బాబురావు పెట్రోల్ బంక్, పాత ఎల్ఐసీ ఆఫీస్, జడ్పీ మీదుగా కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి జడ్పీ ఎదుట ధర్నా చేశారు. అనంతరం డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని అడిషనల్ కలెక్టర్ మదుసూదన్‌రావుకి అంజదేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థుల ఉపకారవేతనాలు, బోధన ఫీజుల బకాయిలు రూ. 3,150కోట్లు, 20220-21, 2021-22విద్యా సంవత్సరాలకు కలిపి ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తమిది ఒక్క రూపాయి విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల కోర్సు పూర్తిఅయి రెండేళ్ళు గడుసునతన్నా బోధన ఫీజులు విడుదల కాకపోవడంతో డిగ్రీ, పీజీ యజమాన్యులు ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని, ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిదులున్నప్పటికి బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వసతి గృహాలు, కేజీబీవీలు, గురుకులాల్లో చదివే విద్యార్థులకు పెరిగిన దరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి నాణ్యమైన ఆహారం అందించేటువంటి దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీ, బీస, మైనార్టీ విద్యార్థుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సవతి తల్లి ప్రేమను వీడనాడాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని లేనటువంటి పక్షంలో పీడీఎస్‌యు ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, సతీష్, దీపిక, ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సతీష్, వీరబాబు, శివ, నవ్య, మౌనిక, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# భూ హక్కుదారులం మేమే... న్యాయం చేయండి

**విలేకరుల సమావేశంలో బాధితులు ఉప్పెర్ల కొండలరావు, జల్లెపల్లి సైదులు**

*ఖమ్మం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*
ఖమ్మం నగరం పరిధిలోని సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో సర్వే నెంబర్ 235లో 804 గజాలు గల తమ సొంత స్థలములో కొందరు వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు నచేపడుతున్నారని బాధితులు ఉప్పెర్ల కొండల్‌రావు, జిల్లేపల్లి సైదులు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... నగరంలోని సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో గల సర్వే నెంబర్ 235లో 804 గజాల స్థలమును ఉప్పెర్ల కొండల్‌రావు, జిల్లెపల్లి సైదులు, ఎం కిషోర్‌కుమార్ అనే ముగ్గురం కొనుగోలు చేసి ఖమ్మం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని హక్కుదారులుగా ఉన్నామన్నారు. ఈ స్థలంపై ఎటువంటి సంబంధంలేని కొందరు వ్యక్తులు గుండాలు, రౌడీలు, ప్రైవేట్ వ్యక్తులను మోహరించి తమ స్థలాన్ని కబ్జా చేసేందుకు




ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూమి సర్వే నెంబర్ 235 మా స్థలం పైకి వచ్చే వారి సర్వే నెంబర్ 237అని తెలిపారు. మా సర్వే నెంబర్‌కు వాళ్ళ సర్వే నెంబర్‌కు ఎటువంటి సంబంధం లేదని తెలిసినప్పటికి నిర్మాణం చేపట్టేటప్పుడు సర్వే చేయించకుండా, వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిస్తూ.... పలుకుబడి ఉందని, ఏమి చేయలేమని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అంతటితో ఆగకుండా రాత్రికి రాత్రే ఆక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వెల్లబుచ్చారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ... వ్యవస్థలను కూడా మేనేజ్ చేసూనత తమకు చెందిన రిజిస్ట్రేషన్ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. దీనిపై జరిగిన పరిణామాలపై ఈ నెల 7న ఖమ్మం 1వ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. సర్వే నెంబర్ 237లో పర్మిషన్ తీసుకొని పక్కనే ఉన్న మా స్థలం సర్వే నెంబర్ 235లో నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు నిలిపివేసి, 'రే' సర్వే నిర్వహించి తమకు న్యాయం చేయాలని బాధితులు విలేకరుల సమావేవంలో వేడుకున్నారు.

# ఈ నెల 16న సర్వసభ్యసమావేశం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
మండల సర్వసభ్యసమావేశం ఈ నెల 16వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ రేసులక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ సర్వసభ్యసమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు పూర్తి నివేదికలతో సకాలంలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## మండల సిహెచ్‌సిలో 24 గంటల వైద్య సేవలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*
మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద ప్రజలకు 9 మంది డాక్టర్లు వైద్య సేవలు అందించడానికి 24 గంటలు అందుబాటులో ఉంటారని వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ నవీన్ తెలిపారు. మంగళవారం వైద్యశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 16వ తారీఖున సిహెచ్ నందు ప్రత్యేక క్యాంపు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు హాస్పిటల్‌కు దీటుగా బూర్గంపహాడ్ సిహెచ్ సిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు మండల ప్రజలు ప్రైవేటు హాస్పిటల్ ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైద్యులు అనిత, శైలేష్‌కుమార్, భాస్కర్, జయవర్థాని, సుకన్యరెడ్డి, శాంతిప్రియ, శ్రీవాత్సవ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో "జాప్యం"

**-వరి ధాన్యాన్ని తరలించుకు పోతున్న దళారులు**
**-కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై 20 రోజులైనా సేకరణ చేయని అధికారులు**
**-1001 ధాన్యాన్ని కొనమంటున్న కొనుగోలు కేంద్రాలు**
**-దిక్కుతోచని స్థితిలో 1001 వరిపండించిన రైతాంగం**
**-ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు 11, సేకరించిన ధాన్యం 0 క్వింటాలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండలంలో ప్రధాన పంట అయిన వరిపంటను పండించిన రైతులు పంట చేతికి వస్తున్న ఈ తరుణంలో ధాన్యం అమ్ముకోవడానికి తలపట్టుకుంటున్నారు. ప్రభుత్వం దుమ్ముగూడెం మండలంలో జీసీసీ, సొసైటీ (పీఏసీఎస్) ఆధ్వర్యంలో మంగళవారం వరకు 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించారు. కానీ ఆ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని తీసుకోవట్లేదని అక్కడ అధికారులు ఎవ్వరూ ఉండట్లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సంవత్సరం గోదావరి వరదల వల్ల వరిపంట వేయడంలో వెనక ముందు అవ్వడం వల్ల



ముందు వేసిన పంటలు కోతకు వచ్చి ధాన్యం చేతికి అందివచ్చిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్తే అక్కడ కొనే నాథుడే లేదని వాపోతున్నారు. ఇదే అదునుగా భావించి దళారీ వ్యాపారులు రైతుల వద్ద ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువగా కొనుగోలు చేసి రాష్ట్రాలు దాటిచేస్తున్నారు. దుమ్ముగూడెం మండలంలో సుమారు 20వేల ఎకరాల్లో రైతులు వరిపంటను వేశారు. గత సంవత్సరం మండలంలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఆ కొనుగోలు కేంద్రాల వద్ద జీసీసీ, పీఏసీఎస్ ఐకేపీ ద్వారా దాన్యాన్ని సేకరించారు. చేతులెత్తేసిన ఐకేపీ సిబ్బంది గత సంవత్సరం 5 కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ సిబ్బంది ఈ సంవత్సరం ధాన్యాన్ని కొనుగోలు చేయలేమని సంబంధిత అధికారులు చేతులెత్తేశారు. సిబ్బంది కొరత పనివత్తిడి తదితర కారణాలతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేమని ఆ కేంద్రాలను వేరే శాఖలకు బదిలీ చేయమని ఉన్నతాధికారులకు చెప్పి చేతులుదులుపుకున్నారు.



**-దిక్కుతోచని స్థితిలో 1001 పండించిన రైతులు**
మండలంలో 1001 వరి పంటను వేసిన రైతులు పంట చేతికి వచ్చిన ఈ తరుణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్ళగా 1001 వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం కుదరదని, ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చేవరకు చేసేదేమీ లేదంటూ చేతులెత్తేశారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదల వల్ల వరి పంట వేయడంలో రైతులు కొంత ఇబ్బంది పడ్డారు. సమయం తక్కువగా ఉండడంతో తక్కువ రోజుల్లో పండే 1001 విత్తనాలను వేసి వరిపంటను పండించారు. ప్రభుత్వ వ్యవసాయ అధికారులు సన్నరకం ధాన్యాన్నే పండించాలని రైతులకు సూచనలు చేసినప్పటికి ప్రకృతివైపరీత్యాలు, వరదల వల్ల రైతులకు వేరే దిక్కులేని పరిస్థితిలో భూములను బీడులుగా ఉంచడం కంటే తక్కువకాలంలో పండే 1001 విత్తనాలను వేశారు. తీరా పంట చేతికి వచ్చే సరికి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద 1001ను సేకరించడం లేదని కొనుగోలు కేంద్రాల వద్ద చెప్పడంతో తక్కువ ధరకు దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2060లు, బి గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాకు రూ.2040లు మద్దతు ప్రకటించగా దళారులు రూ.1500లకే కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం 1001 వరిధాన్యాన్ని సేకరించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక నష్టం రైతులకు వాటిల్లుందని రైతులు వాపోతున్నారు. ఏది ఏమైనా దుమ్ముగూడెం మండలం అత్యధిక రైతులు పండించే వరిదాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద త్వరిత గతిన కొనుగోలు చేసి రైతులకు నష్టం వాటిల్లకుండా ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించాలని పలువురు రైతాంగం కోరుకుంటున్నారు.

**-పీఏసీఎస్ సీఈవో వివరణ**
ధాన్యం కొనుగోలు విషయమై దుమ్ముగూడెం పీఏసీఎస్ సీఈవో ముత్తయ్యను ప్రభాతవార్త వివరణ కోరగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో 3 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, బుధవారం మరో 3 కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఇంకా కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకరావడం లేదని ధాన్యం శుభ్రపరిచి ఆరబెట్టి తీసుకువస్తే కొనుగోలు చేస్తామని ఆయన తెలిపారు. 1001 వరిధాన్యం కొనుగోలు విషయమై ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం సేకరిస్తామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయమై భద్రాచలం జీసీసీ ఇంచార్జ్ మేనేజర్‌ను వివరణ కోరడానికి చరవాణి ద్వారా ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.






# రైతుల సమస్యలపై తహాశీల్దార్‌కు వినతిపత్రం

అశ్వాపురం,డిసెంబర్13,ప్రభాతవార్త.
రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహాశీల్దార్ వి సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అందులో ప్రధానంగా 2018 ఎన్నికలలో కేసీఆర్ వాగ్దానం చేసిన రైతు రుణమాఫీ చేయాలని,కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకాన్ని రాష్ట్రప్రభుత్వం అమలు చేయాలని, కేంద్రప్రభుత వ్వం చెల్లిస్తున్న హమాలీ చార్జీలను రాష్ట్రప్రభుత్వం వసూలు చేయడం నిలిపివేయాలని, తరుగు పేరుతో ధాన్యంలో కోత విధించకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని,ధరణి పోర్టల్



సమస్యలను తెలిపారు.వినతిపత్రం అందజేసినవారిలో భాజాపా రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి,మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొల్లు లింగారెడ్డి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోమ కృష్ణకుమారి, నాయకులు సోమ వెంకటరెడ్డి,చలమల్ల శ్రీనివాసరెడ్డి, పగిడిపల్లి లింగకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బయోడిసేబుల్ కవర్లపై అవగాహన

**-మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ**

మణుగూరు రూరల్,డిసెంబర్ 13 ప్రభాతవార్త:




మణుగూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బయోడిసేబుల్ కవర్లపై మంగళవారం స్థానిక వర్తక భవన్‌లో వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ.. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను ఎవరు వాడకూడదని వాటి వల్ల జరిగే అనర్ధాలను వ్యాపారస్తులకు, వినియోగదారులకు వివరించారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి వేయడానికి ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలన్నారు. భూమిలో సులువుగా కరిగిపోయే బయో డిసేబుల్ కవర్లను వాడలని అవగాహన కల్పిసంచారు. హైద్రాబాద్‌కు చెందిన బయోడిసేబుల్ ప్రోడక్ట్ నిర్వాహకులు జానీ,మున్సిపల్ సిబ్బంది,ప్రవీణ్,నాసర్,వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించండి..!

కరకగూడెం,ప్రభాతవార్త:



ఈ గ్రామానికి మౌలిక వసతులు సీసీ రోడ్లు నిర్మించాలని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పద్మాపురం గ్రామం ఎస్టీ కాలనిలో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ.. ఎంతమంది రాజకీయ నాయకులు మారిన ఈ గ్రామంలోని రోడ్డుకు మాత్రం మోక్షం కలుగుట లేదు అని అన్నారు.చిన్న చినుకు పడితే చాలు ఈ రోడ్డులో మనుషులు నడిచే పరిస్థితి లేదన్నారు.ఈ కాలనిలో రోడ్డు,డ్రైనేజి,లేక మురుగునీరు,వర్షపునీరు నిలువ ఉండటం వలన దోమలు విపరీతంగా పెరిగి వాటివలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు.అధికారలు వెంటనే స్పందించి ఈ గ్రామంలో మౌలిక వసతులు సీసీ రోడ్లు నిర్మించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల మహిళ నాయకురాలు చందా వెంకటరత్నమ్మ, చందా నాగేశ్వరావు,షేక్ రఫీ,కోరగట్ల అర్జున్,విశ్వనాథం,చెన్నూరి రవెందర్, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఆర్టీసీ డిపోను సందర్శించిన ఆర్ఎం ప్రభులత

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13:



ఖమ్మం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎస్తేరు ప్రభులత మణుగూరు ఆర్టీసీ డిపోను మంగళవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం డీఎం ఆఫీసు నందు అన్ని విభాగాల వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎం టి.స్వామి, అసిస్టెంట్లు మేనేజర్ కనకదుర్గ, సూపరింటెండెంట్లు సత్యనారాయణ, మూర్తి, కార్గో డీఎంఈ సైదులు పాల్గొన్నారు.

## డిఎఫ్‌వోను కలిసిన సామాజిక కార్యకర్త కర్నే రవి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13:



జిల్లా అటవీ శాఖ అధికారి లక్ష్మణ్ రంజిత్‌నాయక్‌ను మంగళవారం మణుగూరు ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త కర్నే రవి కలిసి అశ్వాపురం మండలం, మల్లెలమడుగు గ్రామంలో శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయం ద్వజస్తంభ ప్రతిష్టకు రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు.

## విశ్వదీప్తి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

మల్హర్‌రావు, డిసెంబర్ 13, ప్రభాతవార్త
మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విశ్వదీప్తి ప్రయివేటు పాఠశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, పాఠశాల అనుమతులను రద్దు చేయాలని డివైఎప్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..పాఠశాల యాజమాన్యం విద్యార్తుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. యాజమాన్యానికి విద్యార్తులపై కనీస బాధ్యత ఉంటే మౌళిక వసతులు భవనానికి షిఫ్టింగ్ అనుమతులు, అర్హులైన ఉపాధ్యాయుల జాబితాను నోటీసు బోర్డుపై పాఠశాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్ భవనం, లీస్ డీడ్, అగ్రిమెంట్ ఎన్ని సంవత్సరాలు ఉందో తెలియజేయాలని ప్రశ్నించారు. ప్రభుత్వ జీఓలు 91, 41, 42, 1 నిబంధనలను తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా అడ్డుఅదుపు లేకుండా దోచుకుంటున్నారని అన్నారు. వెంటనే పాఠశాలపై ఉన్నతాధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## మహిళలకు అన్నిరంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి

అశ్వాపురం,డిసెంబర్13,ప్రభాతవార్త.
యూనిసెఫ్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మూడవ మహిళాసభ మంగళవారం అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద అధ్యక్షతన నిర్వహించారు.అందులో ప్రధానంగా కేంద్ర ,రాష్ట్రప్రభుత్వాలు మహిళా,శిశు అభివృద్ధికోసం చేస్తున్న పథకాల అమలులో జరుగుతున్న లోపాలను చర్చించారు. కుటుంబసంక్షేమం, విద్య,ప్రజారోగ్యం,ప్రభుత్వ పథకాలపై,సామాజిక దురాచారంపై అవగాహన కల్పించారు.పారిశుధ్యం,త్రాగునీరు,వీధిదీపాల నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ,హరితహారం కార్యక్రమాలపై చర్చించారు. పురుషులతో సమానంగా మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని, మహిళలు ఆర్ధిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు తీసుకొని మహిళా సాధికారత సాధించాలని,పంచాయితీని జెండర్ ఫ్రెండ్లీగా(లింగ స్నేహపూర్వక)తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఎంపీపీ ముత్తినేని సుజాత, ఉపసర్పంచ్ చందూలాల్, ఎంపీటీసీ తుళ్ళూరి గంగాభవాని, వార్డుసభ్యులు గాదె కేశవరెడ్డి, శ్రావణిసంధ్య, అనిల్, మండలపరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఖదీర్,తహాశీల్దార్ వి సురేష్‌కుమార్,ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్,అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్,యూనిసెఫ్ స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ నాగేశ్వరరావు,ఐఆర్ఎంఆర్ పరిశీలకులు వెంకటేష్,శ్రీ శివ,అన్వేష్,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి కృష్ణచైతన్య, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, రాజారావు,ఐకేపీ సీసీ రాధారాణి, ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, వీఓఏలు,ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.




## పగిడేరు ఎస్టీ కాలనీలో రక్త పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13:
మండలంలోని పగిడేరు ఎస్టీ కాలనీ నందు మలేరియా ఫాజిటీవ్ కేసు నమోదు కావడంతో మంగళవారం మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు రక్త పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. మలేరియా మందులు పంపిణీ చేసి గ్రామంలో దోమల మందు స్ప్రేయింగ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దోమ తెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, ఉమేష్, సుజాత, కౌసల్య, నాగమణి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశ్రామికంగా రాణిస్తామంటే సహకారం అందిస్తాం

**ఉన్నతమైన లక్ష్యంతో కృషి చేయండి**

**ఎంఎస్ఎంఈ అభ్యర్థులకు ఎమ్మెల్యే సూచన**

ఇల్లెందు, ప్రభాతవార్త :

పారిశ్రామిక రంగంలో రాణించాలనే వారు ఉన్నతమైన లక్ష్యంతో కృషిచేయాలని, దీనికి తోడ్పాటుగా తమ వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మంగళవారం ఇల్లెందు పట్టణంలోని ఐతా పంక్షన్ హాల్‌లో ఎంఎస్ఎంఈ అభ్యర్థులకు, దళితబందు అభ్యర్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడారు. ఇల్లెందు ప్రాంతం పుట్టి ఎన్నో సంవత్సరాలు అయినప్పటికీ పారిశ్రామికంగా ఎంతో వెనుకబడి ఉందని, అందుకు అనుగుణంగా ఇల్లెందు నియోజకవర్గంలో సూక్ష్మ, మద్దతు తరహా పరిశ్రమలు నెలకొల్పి ఇల్లెందు ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా చేసి నియోజకవర్గంలోని నిరుద్యోగులను పారిశ్రామిక



వేత్తలుగా చూడాలన్న సంకల్పంతో ఎంఎస్ఎంఈ ద్వారా నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి బ్యాంకుల అనుసందానం ద్వారా పరిశ్రమలు నెలకొల్వేందుకు వీలుగా ఉపాధి అవకాశాల మెరుగు పడేలా అన్ని ఏర్పాట్లు తీసుకున్నామని తెలిపారు. దీని కొరకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, అంతేకాకుండా అభ్యర్థులు కూడా ఉన్నతమైన లక్ష్యంతో కృషి చేయాలని అభ్యర్థులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ డైరెక్టర్ శిరాం ప్రసద్, డీఐసీ డి.సీతారాం, సింగరేణి డిప్యూటీ జీఎం విజయ్‌భాస్కర్‌రెడ్డి, డిస్టిక్ట్ కోఆర్డినేట్ స్కిల్ డెవలప్‌మెంట్ శరణ్య, ప్రజెంటేషన్ ఆఫ్ ఎంఎస్ఎంఈ రిలేటెడ్ ప్రాజెక్టు



అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ యాద్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, జిల్లా రైతుబందు సలహాదారు పులిగండ్ల మాధవరావు, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, టీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా ఇన్‌చార్జి గిన్నారపు రాజేష్, ఎంటెక్ మహేందర్, సత్తాల హరికృష్ణ, పాలడుగు రాజశేఖర్, సనా రాజేష్, నెమలి నిఖిల్, సదరం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 18న హార్ట్, డయాబెటిక్ శిబిరం



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు 24 గంటల వైద్య సౌకర్యం కల్పించాలని, నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని మణి జనరల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఈనెల 18న తమ హాస్పత్రినందు అతి తక్కువ ఖర్చుతో ప్రముఖ వైద్య నిపుణులచే హార్ట్, డయాబెటిక్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు.

## అయ్యప్పస్వాముల ఇరుముడులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



అయ్యప్పస్వామి మాలదీక్ష తీసుకుని 41 రోజులపాటు కఠోర దీక్షచేబూని దీక్షాకాలం అనంతరం నిర్వహించే ఇరుముడి కార్యక్రమాలు ఇల్లెందు పట్టణంలోని పలు ఆలయాల్లో ఘనంగా జరిగాయి. మంగళవారం పట్టణంలోని విజయ విఘ్నేశ్వర్ ఆలయం, హరిహరక్షేత్ర ఆలయాల్లో స్వాముల ఇరుముడుల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యాక్రమాలను నిర్వహించారు. విఘ్నేశ్వర ఆలయంలో ఏటూజడ్ శ్రీనుస్వామి ఇరుముడి కార్యక్రమాన్ని గురుస్వాములు కోటేశ్వర్‌రావు(కోటిగురుస్వామి), సదానందం గురుస్వామి, కొండా శ్రీనివాస్ గురుస్వామి, అయ్యప్పమాలధారులందరి సమక్షంలో ఇరుముడి పూజను నిర్వహించారు.

## డయాలసిస్ సెంటర్ అందుబాటులోకి రావడం సంతోషకరం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో కిడ్ని సంబందిత వ్యాధితో బాధపడే రోగులకు డయాలసిస్ అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని తెరాస నాయకులు కటకం దయాకర్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఇల్లెందు నియోజకర్గంలోని కిడ్నీ రోగులు డయాలసిస్ కోసం నిరంతరం ఖమ్మం ప్రభుత్వ, ప్రయివేటు వైద్యశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని కానీ నేడు ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ కృషితో ఇల్లెందులో డయాలసిస్‌తో పాటు అధునాత వైద్యం అందుబాటులోకి రావడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాల ఖమ్మం వైద్యశాలకు ఏమాత్రం తీసిపోకుండా నియోజకవర్గ ప్రజలకు నిత్యం వైద్యసేవలను అందించాలిన ఆకాంక్షించారు.

## నిరుపేద క్రైస్తవులకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మండలం సుభాష్‌నగర్ గ్రామ పంచాయతీలో గల బెరియన్ పెల్లో షిప్ చర్చ్‌లో క్రిస్మస్ సందర్భంగా మంగళవారం బియ్యం, నిత్యావసరాలను జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 50 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన ఫాస్టర్లకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందచేశారు. కార్యక్రమంలో సర్పంచులు వల్లాల మంగమ్మ, కోరం ఉమ, ఉపసర్పంచి నేలవెల్లి నరసింహారావు, వార్డు సభ్యుడు ఊరుగొండ ధనుంజయ్, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్; పాయం కృష్ణ, తాటి రాంబాబు, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ మూతి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తాటి బిక్షం, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, కాకటి భార్గవ్, ఆముదాల ప్రసాద్, బోర్ రమేష్, రావూరి సతీష్, బొల్లి రాజు, కుంట రాజు, గుగులోతు నాగార్జున, ప్రసన్న కుమార్ యాదవ్, అజ్జు, సతీష్, దుంపటి సాయి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన డైరెక్టర్ పా

ఇల్లెందు, ప్రభాతవార్త :



ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను సింగరేణి డైరెక్టర్ పా చంద్రశేఖర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, పూల బొకెను అందజేశారు. కార్యక్రమంలో ఏరియా జనరల్‌మేనేజర్ ఎం.షాలేమురాజు, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## మోడల్ మార్కెట్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలి

ఇల్లెదు టౌన్, ప్రభాతవార్త:



నూతనంగా నిర్మిస్తున్న మోడల్ మార్కెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం పలు అభివృద్ధి నిర్మాణాలను పరిశీలించి పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు. గుత్తేదారులు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పలు ప్రాంతాల్లో నిర్మిస్తున్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అంకుశ్‌షావలి, డీఈ రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.




## ఇల్లెందు ఏరియాను సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్అండ్ పా



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగనిని, నూతన జేకే విస్తరణ ప్రాజెక్టును డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎస్.చంద్రశేఖర్ మంగళవారం సందర్శించారు. జేకే-5 ఉపరితలగని వద్ద ఉన్న వ్యూ పాయింట్ నుంచి గనిలోని పని ప్రదేశాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజువారి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తెలిపారు. తదుపరి నూతన జేకే ఉపరితల ప్రాజెక్టు విస్తరణ పనులను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏరియా జీఎం ఎం.షాలేమురాజు, ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాస్, జేకే ఓసీ ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, గని మేనేజర్ పి.పూర్ణచందర్, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షల నిర్వహణ



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మండలం సీతానగరం ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ గడిపెల్లి విజయశ్రీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ సూత్రాలు, యోగాసనాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆరోగ్య పరీక్షల్లోని ఎల్‌సీడీసీలో భాగంగా విద్యార్థులకు చర్మముపై స్పర్శలేని మచ్చలు, కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో హెచ్‌వీ అమరావతి, ఏఎన్ఎం లలిత, చంద్రకళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీ అధికారికి సన్మానం



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు ఏరియా ఎస్వోటూజీఎంగా విధులు నిర్వహించిన బండి వెంకటయ్య, భూపాల్‌పల్లి ఏరియాకు బదిలీ అయ్యారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. జీఎం ఎం.షాలేమురాజు మాట్లాడుతూ ఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించారని, వార్షిక లక్ష్య సాధనలో తన వంతు కృషి చేశారని, భూపాల్‌పల్లి ఏరియాలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాస్, ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధరరావు, ఏజీఎం ఇఅండ్ఎం ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, ఏరియా సర్వే అధికారి బాలాజీనాయుడు, జేకే ఓసీ పీవో వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజి వ్యవస్థ

## దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజిలు- ఫుట్‌పాత్‌లపై విచ్చలవిడిగా దుకాణాలు





**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండటంతో స్థానికులు దుర్గందం భరించలేక పోతున్నామంటూ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి చికెన్ దుకాణాల సమీపంలో మరియు ఫాఠశాల ఆవరణ వరకు డ్రైనేజి లను ఇప్పటి వరకు శుభ్రం చేసింది లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై మంగళవారం ఓ దుకాణదారుడు తన షాపు ముందున్న డ్రైనేజిలో తానే స్వయంగా శుభ్రపరుచుకుంటున్న దృశ్యం సోషల్ మీడియాలలో వైరల్ అవుతుంది. పట్టించుకోవాల్సి న పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక యువత ప్రశ్నిస్తుంది. కనీసం స్పందించాల్సి న పాత్రికేయులు కూడా ఈ విషయంపై మౌనంగా ఉంటూ మీనమేషాలు లెక్కించడాన్ని యువత వక్రీకరిస్తున్నారు. గత కొన్ని నెలలుగా డ్రైనేజీ లను శుభ్రపరిచే వారే లేరని, ఎన్ని సార్లు పంచాయితీ అధికారులకు సమాచారం అందించినా స్పందన లేదన్నారు. ఇది ఇలా ఉంటే పాఠశాల ఆవరణ ముందు నుండి దాదాపుగా బస్టాండ్ వరకు మొత్తం డ్రైనేజీలపైనే వ్యాపార లావాదేవీలు జరుపుతూ శాశ్వత నిర్మాణాలు చేపట్టారని, వీటిపై పంచాయితీ అధికారులు జోక్యం చేసుకోకుండా చోద్యం చూస్తున్నారా..? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల ప్రాంగణం ముందు కుటీర వ్యాపారులు షాపులను ఏర్పాటు చేసుకొని పంచాయితీ డ్రైనేజీ వ్యవస్థకు అడ్డుగా ఉన్నారని కొందరు గ్రామస్థులు మండి పడుతున్నారు. అంతేగాక వీరికి శాశ్వత నిర్మాణాలు చేసుకునేలా ఏర్పాట్లు ఉన్నాయంటూ , పాఠశాల నుండి విధ్యార్ధులు బయటకు వచ్చే సమయంలో రోడ్లపై వచ్చే వాహనాలు కనిపించడం లేదని తల్లి దండ్రులు ఆవేధన చెందుతున్నారు. డబుల్ రోడ్ లు వేయించుకోవడమే కాదు వాటిని చక్కగా కాపాడుకోగలిగినప్పుడే వాటి ఉపయోగం ఉంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై స్థానిక పంచాయితీ సర్పంచ్ ను వివరణ కోరేందుకు యత్నించగా అందుబాటులో లేరు. ఇప్పుడైనా పంచాయితీ పాలకులు స్పందించి దుర్గందం వెదజల్లకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.




## బిఆర్‌యస్ కార్యాలయం ప్రారంభోత్సవంలో యంయల్‌ఏ



**దమ్మపేట రూరల్ ,డిశంబర్13 ప్రభాతవార్త :**
స్థానిక అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం డిల్లీలోని బిఆర్‌యస్ కార్యాలయ ప్రారంభోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో చేసిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇకపై భారతపౌరులందరికి విస్తరింప జేయాలనే ఉద్దేశ్యంతో కెసిఆర్ బిఆర్‌యస్ పార్టీని ఏర్పాటు చేసి , కార్యాలయ ప్రారంభోత్సవానికి ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు యంయల్‌ఏ అనుచరులు తాటి ప్రదీప్ చంద్ర ఫోన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం మరికొన్ని ఆర్ధిక నిధులను సమకూర్చుకునే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. యంయల్‌ఏ వెంట డిల్లీ వెళ్ళిన వారిలో పలువురు బిఆర్‌యస్ నాయకులు ఉన్నారు.

## అక్రమ మైనింగ్ త్రవ్వకాలపై జిల్లా అధికారుల పరిశీలన



**దమ్మపేట రూరల్ ,డిశంబర్13 ప్రభాతవార్త :**
మండలంలో అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్నట్లు గత వారం రోజులుగా వివిద పత్రికలలో (ముఖ్యంగా వార్తలో )ప్రచురితమవుతున్న కధనాలకు ఎట్టకేలకు జిల్లా మైనింగ్ అధికారులు మంగళవారం పరిశీలనకు వచ్చారు. మండలంలోని గట్టుగూడెం, ముష్టిబండ, మొద్దులగూడెం, గుర్వాయి గూడెం, లింగాలపల్లి, మందలపల్లి, అశ్వారావుపేట రహదారిలలో ఉన్న మైనింగ్ క్వారీలను పరిశీలించారు. అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న మట్టిని తక్షణమే నిలుపుదల చేయాలని అక్రమార్కులకు తెలియజేశారు. నర్స రీలలో గుట్టలు గుట్టలు గా డంపింగ్ చేసుకొని దాచుకున్న మట్టిని పరిశీలించి వాటి విస్తీర్ణాన్ని బట్టి ఎన్ని వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారో సర్వేయర్ బృందాల ద్వారా గణన చేసిన పిదప యజమాన్యంపై చట్టపరమైన చర్యలు లేదా, జరిమానా విధించబడుతుందని అన్నారు. ఇప్పటి నుండి ఎట్టి విధమైన వ్యవసాయ భూముల్లో నైనా లేదా, వ్యవసాయేతర భూముల్లో నైనా మట్టి తోలకాలు అనుమతులు లేకుండా జరిగితే చర్యలు చాలా కఠినంగా ఉంటాయన్నారు. వాస్తవంగా ఆలోచిస్తే మట్టిని తరలించడానికి అనుమతులు ఇవ్వబడవు అన్నారు. ప్రత్యేక బృందాలను నాలుగు రోజుల్లో పిలిపించి చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో మైనింగ్ ఏడి జై సింఘ్, అసిస్టెంట్ జియాలజిస్ట్ నిరంజన్, తహశీల్దార్ స్వామి, ఆర్ ఐ లు వెంకటేశ్వరరావు, ఉన్నారు.

## చంద్రబాబు బహిరంగ సభకు తరలి రావాలి



**దమ్మపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**
ఈనెల 21న ఖమ్మంలో జరగబోయే తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కట్రం స్వామిదొర కోరారు. మంగళవారం మండల పరిధిలోని మల్కారం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడి బహిరంగ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి ఎండి వలీపాషా, అశ్వారావుపేట మండల టిడిపి అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, చిట్టిబాబు, గోపాలరావు, శ్రీను, నాగేంద్రరావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై తహశీల్దార్‌కు వినతి



**దమ్మపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**
రైతాంగ సమస్యలపై మండల భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ స్వామికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ.1లక్ష రుణమాఫీ, వరిధాన్యం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంట్ అంటూ బూటకపు ప్రచారాలు చేస్తూ ఇచ్చే 9గంటల కరెంట్ అయినా నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని, ఆసరా పింఛన్లను ప్రతీనెల 1వ తేదీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దారా నాగేశ్వరావు, ఉడతనేని విశ్వేశ్వరావు, కె బాలాజీ, ముసుకు రమేష్, చందు పాల్గొన్నారు.

## వృద్ధులకు రగ్గులు పంపిణీ

**దమ్మపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని లచ్చాపురం ఎస్సీ కాలనీలో రంగనాద స్వామి ఆశ్రమం ఆధ్వర్యంలో వృద్ధులకు మంగళవారం రగ్గులు పంపిణీ చేశారు. ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రతీ గురువారం లచ్చాపురం, మల్కారం తదితర గ్రామాలలో మునలివారికి, వికలాంగులు అయిన దాదాపు 30 మందికి భోజనాలు పెడతారు. కాగా వారికి మంగళవారం ఆశ్రమ సభ్యులు రగ్గులు పంపిణీ చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న రంగనాద స్వామి ఆశ్రమంకు దాతలు సహకరించి మరిన్ని కార్యక్రమాలు చేసేలా సహకరించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన నాయకులు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**
నారాయణపురం సొసైటీ పరిధిలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పరిశీలించారు. సొసైటీ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ నిర్మల పుల్లారావు నాయకులతో కలిసి కేంద్రాన్ని సందర్శించి అక్కడ రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని, ఇతర వివరాలను పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా దాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతు పండించిన ప్రతీ గింజను బిఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మందపాటి మోహన్‌రెడ్డి, వెంకన్నబాబు, లక్ష్మినర్సయ్య, సొసైటీ సిఇఓ అరుణ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదపై డిపిఓకు స్థానిక అడ్వకేట్ వినతి

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
రోజు రోజుకు మితిమీరుతున్న కోతుల బెడద నుండి కాపాడాలంటూ జిల్లా పంచాయతీ అధికారికి, పలువురు ప్రధాన అధికారులకు పట్టణానికి చెందిన అడ్వకేట్ వినతి చేసుకున్నారు. అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో నివశించే అడ్వకేట్ లావణ్య కోతులతో పడుతున్న ఇబ్బందులపై వివరించారు.

ఈ ప్రాంతంలో నివశించే పలువురు ఏళ్ళతరబడి కోతుల సంచారంతో భయభ్రాంతులకు గురి కావల్సి వస్తుందని అన్నారు. గృహ సముదాయాల్లోకి ప్రవేశించి రాద్ధాంతం చేయడంతో పాటు చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రాని పరిస్థితి నెలకొందని అన్నారు. దీనికి ప్రధాన కారణం వీధికి ఆనుకొని చింతచెట్లు ఉండటం అక్కడ కోతుల తిష్టవేసుకొని రేయింబవళ్ళు ఉండటంతో కోతులతో నిత్యం ఇక్కట్లు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. వీటిని అధికారులు పరిశీలించి గృహ సముదాయాల ముందు గల చెట్లను తొలగించి కోతులు ఉండకుండా చూడాలని, సమస్యను పరిష్కరించాలని కోరారు.

# మిర్చికి ఫంగస్ తెగులు-ఎండిపోతున్న మిర్చి తోటలు

**-ఆందోళన చెందుతున్న రైతులు**

**-పెట్టుబడి మట్టిపాలు**

**-ఎకరాకు రూ. లక్షాయాభైవేలు నష్టం**



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 13*

గత రెండు సంవత్సరాలుగా మిర్చి రైతులకు కంట కన్నీరే మిగిల్చింది. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి తీరా దిగుబడి వచ్చే క్రమంలో మిర్చి పంటకు వేరు కుళ్లు ఆశించడంతో పెట్టిన పెట్టుబడి మట్టిపాలు అయింది. ఇప్పటికే రైతులు ఎకరాకు లక్షయాభైవేలుకు పైగా పెట్టుబడి పెట్టారు. తీరా దిగుబడి సమయంలో వేరుకుళ్లు రోగం దాపురించి మిర్చి తోట అంతా సోకింది. సింగరేణి మండలంలో సుమారు 8వేల ఎకరాల్లో మిర్చి సాగుచేయగా 500 ఎకరాల్లో ఈ రోగం ఆశించింది. గత ఏడాది మిర్చి ధర అధికం కావడంతో అనేక మంది రైతులు కౌలుకు తీసుకుని భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టి సాగుచేసిన మిర్చి రైతులకు కంట కన్నీరే మిగిల్చింది.

**రెండున్నర మిర్చి తోట దున్నిన రైతు**



వాంకుడోతు హన్మంత రావు అనే రైతు 3 ఎకరా ల్లో మిర్చి తోట సాగుచే సారు. ఎన్నోసార్లు క్రిమిసంహారిక మందులు సాగు చేసినా, దుక్కిలో మందు వేసినా ఫలితం కనబడలేదు. దీంతో వేసిన తోటను దున్నివేసి వేరే పంట సాగుచేసారు ఇప్పటికీ మూడున్నర లక్షల అప్పులు చేసానని, ఎలా తీర్చాలో అర్థం కాని పరిస్తితి ఉందని ఆవేదన చెందారు

**పంట మార్పిడితోనే అధిక దిగుబడులు : ఎవో ఉమామహేశ్వరరావు**



రైతులు పంట మార్పిడి విదానాన్ని అనుసరిస్తే అధికదిగు బడులు పొంద వచ్చని మండల వ్యవసా యాది కారి కె ఉమామహేశ్వరరెడ్డి అన్నారు. రైతులు భూసార పరీక్షలకు అనుగు ణంగా సాగుచేయాలని నీరు నిల్వఉండే ఒంపు భూమల్లో కుళ్లుడు పంగస్‌వస్తుందన్నారు పంట మార్చి చేస్తే ప్రబావం ఉండదని తెలుపుతూ ఈ ఏడాది 5శాతం తోటలు ఈ రోగం బారిన పడ్డాయన్నారు దీనికి నివారణకు ట్రైకో టెర్మ విలిడి 2 కేజీలు 200 కేజీల పశువుల ఎరువుతో కలిపి చల్లుకుంటే కొంత ఫలితం ఉంటుందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

*వైరా,డిశెంబర్13,ప్రభాతవార్త:*

వైరా రింగు సెంటర్ నందు ట్యాంకర్, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన నావళ్ళ సాయి అనే బిటెక్ విద్యార్థి ఖమ్మంలో పరీక్ష వ్రాసేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వైరా రింగు రోడ్డు వద్ద అతివేగంగా వచ్చిన ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో నావళ్ళ సాయికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై వైరా ఎస్సై వీరప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు



చేస్తున్నారు.

# వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో కలపాలి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 35 నుండి 40 లక్షలు ఉన్న వడ్డెరలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని వడ్డెర సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు తెపర్ల దుర్గారావు కోరారు. మంగళవారం మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో వడ్డెరల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ వడ్డెరలను ప్రభుత్వం గుర్తించి వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో కలపాలని కోరారు. 1972 తరువాత వడ్డెరలను ఎస్టీ జాబితా నుండి బిసి(ఎ)కు మార్చడం వలన అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని అన్నారు. ఎండనక, వాననక కాయ కష్టం చేసుకొని జీవించే వడ్డెర కులస్థులను సామాజిక, రాజకీయ, ఆర్థిక పరంగా ఆదుకోవాల్సి ఉందని అన్నారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌లను నియమించి రూ.1000కోట్లు నిధులు



కేటాయించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా మండల అధ్యక్షునిగా పల్లపు రామచంద్రరావు నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కుంచపు కాశి, చల్లా ప్రసాద్, కనకరాజు, తమిమశెట్టి శ్రీను, దేరంగుల చంటి, వెంకన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

*దమ్మపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ప్రతీ మూడు నెలలకోసారి జరిగే ఈ సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలు, జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సోయం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దమ్మపేట ఆర్‌టిసి బస్టాండ్



సమస్యపై, గ్రామాల్లో విద్యుత్ వైర్‌లు ఇబ్బంది కరంగా వదులుగా ఉన్న అంశంపై, పశుసంవర్థక వాహనం గ్రామాల్లోకి వస్తున్న వాటిలో మెడిసిన్ ఉండటం లేదని అధికారులను కొందరు



ప్రశ్నించారు. పలు శాకల అధికారులు మండలంలో జరుగుతున్న కార్యక్రమాల నివేదికలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖ సంఘాలకు పెద్దపీట వేసిన కేసీఆర్

*కామేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*

బంగారు తెలంగాణ లక్ష్యసాధన దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కులవృత్తులను అభివృద్ధి చేయడంలో భాగంగా మత్స్యశాఖ సహకార సంఘాలను బలోపేతం చేసి పెద్దపీట వేసి ప్రోత్సహిస్తున్నారని కామేపల్లి మండలం కొమ్మినేపల్లి మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జున్‌రావు, ప్రధాన కార్యదర్శి బండి నాగేశ్వరరావులు మంగళవారం పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో



మరణించిన మత్స్యశాఖ సభ్యుడు శీలం శ్రీను భార్య సుభద్రకు ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 5లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్యశాఖ సంఘాలను ఎంతో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారని, 100శాతం రాయితీతో చేప పిల్లల పంపిణీ చేస్తున్నారని, ప్రమాదవశాత్తు మరణించిన సభ్యులకు రూ. 5లక్షలు నష్టపరిహారం చెల్లించి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్నారని, అభివృద్ధి కొరకు టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాల్ని మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు చల్లా నర్సింహారావు, డైరెక్టర్ బానోతు నర్సింహానాయక్, తురకం బిక్షం, బండి బేగయ్య, చల్ల పెద్దనాగయ్య తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారులకు దుస్తులు పంపిణీ



*వైరా,డిశెంబర్13,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పెనుగొండ ఉపేందర్‌రావు, సరిత దంపతుల కుమారుడు రిషివర్ష పుట్టినరోజు సందర్భంగా శాంతినగర్‌లోని ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో 20 మంది చిన్నారులకు బుక్స్, దుస్తులు లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ వారి జీవితానికి పునాది ఉపాధ్యాయులతో ప్రారంభమవుతుందని, ఉపాధ్యాయులను మించిన దైవం లేదని అన్నారు. విద్యార్థులకు చేయూతనందించడం శుభపరిణామమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల ప్రసాదరావు, వజినేపల్లి చక్రవర్తి, బుచ్చిరామారావు, వెంకటేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ పరీక్షలు



*వైరా,డిశెంబర్13,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు గండగలపాడు పాఠశాలలో డయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ కర్నాటి నందిని, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, ఏఎన్ఎం తమ్మిశెట్టి ఆదిలక్ష్మి, ఆశా వర్కర్ బంకా సునీత, పూర్ణకంటి యేసుదాసు, ఏడునూతల బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



*వైరా,డిశెంబర్13,ప్రభాతవార్త:*

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్ పంపిణీ చేశారు. బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమానికి పెద్ద పీత వేస్తున్నారని, ఆడపిల్ల పెళ్లికి చేయూతనందించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటపోతుల సురేష్,అప్పం సురేష్, మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, దార్న రాజశేఖర్, మచ్చా బుజ్జి, పోలా శ్రీనివాసరావు, సాదం రామారావు పాల్గొన్నారు.

# అనాధశ్రమం విద్యార్థులకు సాయిస్ఫూర్తి వితరణ

## రూ.43 వేల విలువగల పుస్తకాలు,దుప్పట్లు పంపిణీ

*సత్తుపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:* మండల పరిధిలోని బి. గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం సౌజన్యంతో ఆంధ్ర ప్రదేశ్ జిల్లా, తిరువూరు మండలం ఎ కొండూరు గ్రామంలోగల ఐడియాస్ చిల్డ్రన్స్ హోమ్ ( అనాధాశ్రమం ) విద్యార్థినీ, విద్యార్థులకు సాయి స్ఫూర్తి సేవా సమితి జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పుస్తకాలు, నిత్యవసర వస్తువులు, దప్పుట్లు, పండ్లు, బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతగల సంస్థలు మరియు వ్యక్తులుగా తమ వంతు సహాయ సహకారాలు అందించాలే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం



ఆఫీసర్ బలుసుపాటి సీతారాములు అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ సాయిస్ఫూర్తి యాజమాన్యం కృషి,పట్టుదల మాకు ఎంతో ప్రోతాహాన్ని అందించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయిస్ఫూర్తి సేవా సమితి విద్యార్థి విభాగం బాధ్యులు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం వారు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఐడియాస్ చిల్డ్రన్స్ హోమ్ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి పుస్తకాలు, దుప్పట్లు, నిత్యవసర వస్తువులను వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందని, సాయి స్ఫూర్తి యాజమాన్యానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు, సాయి స్ఫూర్తి కళాశాల చైర్మన్ డా. బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ బండి అన్విదలు వర్చువల్‌గా సాయి స్ఫూర్తి సేవా సమితి, ఎన్ఎస్ఎస్ పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్‌లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ డా. చెన్నుపాటి విజయ్ కుమార్,అన్ని ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల విభాగాధిపతులు, ఫ్యాకల్టీ మెంబర్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పంటల బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలుచేయాలి

*పెనుబల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త* బిజేపి కిసాన్ మోర్చా పెనుబల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కిసాన్ మోర్చా కమిటీ రైతులతో కలిసి మంగళవారం పెనుబల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో హామి ఇచ్చిన విధంగా లక్ష రూపాయల వ్యవసాయ ఋణమాఫీ పథకం, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధానమంత్రి పంటల భీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలుచేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే ఈ



పథకాన్ని అమలుచేయాలని, అలాగే వడ్లు కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం మద్ధతు ధర ఇచ్చి సహకరిస్తున్నా, కొనుగోలు చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అలాగే హామాలి ఛార్జీలు రైతుల వద్ద వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని, తాలు, తరుగు పేరుతో నిబంధనలకు విరుద్ధంగా రైతులకు నష్టం జరగకుండా చూడాలని, ధరణి పోర్టల్ వలన వేలాది మంది రైతులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, వెంటనే ఇలాంటి సమస్యలను, ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్ర నరసింహారావు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మడకం శివకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఒరుగంటి రాము, ఎస్సీ మోర్చా పేర్ల మహేష్, కార్యకర్త పేర్ల వెంకన్న, ఎస్టీ మోర్చ బానోతు రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన విద్యార్థికి ఆర్థిక సహాయం

*కల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త* కల్లూరు ఎన్ఎస్‌సి ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న శివకుమార్ అనే విద్యార్థి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎడమకాలు తొడవరకు తొలగించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈ విద్యార్థి తల్లిదండ్రుల పరిస్థితి గమనించిన తల్లాడ ఎంఇఓ ఎన్. దామోదర ప్రసాద్, దారా విష్ణుమోహన్‌రావు, దగ్గుల



నారాయణరెడ్డి, రేగళ్ళ పుల్లారెడ్డి, జవ్వాజి నరసింహారావు, నంబూరి నారాయణరావు, నంబూరి మోహన్‌రావు, కర్నాటి లక్ష్మారెడ్డి తదితరులు మంగళవారం విద్యార్థి తల్లిదండ్రులను కలిసి రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీరవెల్లి శ్రీనివాసరావు, బోబోలు శ్రీనివాసరావు, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి తోటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

*కామేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :* మండలంలో గోవింద్రాల, పొన్నెకల్లు, నెమలిపురం గ్రామాలలో ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి మంగళవారం పర్యటించి రైతులకు మిర్చి తోటలను పరిశీలించి పంటను ఆశించే తెగుళ్ళు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ¯ మిరపలో తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 2మి.లీ. లేదా స్పైన్ టోరం 1మి.లీ లేదా సైయాన్ ట్రానిల్ప్రిపోల్ 1.2మి.లీ. లేదా స్పైనోశాడ్ 0.25మి.లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రాములు లేదా థయాక్లోప్రిడ్ 0.6గ్రాములు లేదా ఇమామెక్టిస్టిన్ బెంజోయేట్ 0.4గ్రాములు లీటరు నీటిలో కలిపి ఆకుల క్రింద బాగం తడిసేలా పిచికారి చేయాలని, మిరపలో నల్ల తామర పురుగు ఆశించడం గమనించడమైనది నివారణకు జీవ నియంత్రణ శిలీంద్రాలైన బవేరియాబసియానా లేదా లేకనిసిలియం లెకాని 5గ్రాములు లేదా 5మిల్లి లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని, తామర పురుగులు గ్రుడ్లు పెట్టకుండా వేపనూనె 10000పీపీయమ్ 3మి.లీ, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, పురుగుల మందులు ఫిప్రోనిల్ 0.2గ్రాములు లేదా సైయాన్ ట్రానిల్ప్రిఓల్ 1.2మి.లీ. లేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్+ ఫిప్రోనిల్0.2గ్రామ లీటరు నీటిలో కలిపి మార్చి మార్చి ఎ4రోజుల వ్యవధిలో పిచికారి చేయాలని, ఎకరానికి 10-15నీలం రంగు జిగులు అట్టలను ఏర్పరుచుకున్నట్లయితే తామర పురుగుల ఉనికిని గమనించి నివారించవచ్చు. ప్రస్తుత వాతావరణ పరిస్థితతుస్థిలలో తెల్లనల్లి (కిందిముడత) ఆశించే అవకాశం ఉన్నది. నివారణకు పెణన ప్రోపాత్రిన్ 30ఇసి 0.5మి.లీ. లటేదా ఇమామెక్టిన్మ్ బెంజోయేట్ 0.4గ్రా. లేదా ఇథియాన్ 50శాతం ఇసి3మి.లీ. లేదా ప్రోపార్గైట్ట్ 2.5మి.లీ. లేదా క్లోర్ఫో పెన్‌పైర్ 2మి.లేదా మిల్ బిమెక్టిన్మ్ 1శాతం ఇసి 0.65మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, మిరపలో పొగాకు లద్దెపురుగు నివారణకు థయోడికార్బ్ 1గ్రా. లేదా నోవల్యు రాన్0.75మి.లీ. లేదా ఫ్లూటెండామైడ్0.4గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, ప్రస్తుతం బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు కాఫర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రాము, స్ట్రెపోసైక్లిన్మ్ 1గ్రా.ను 10లీటర్ల నీటిలో కలిపి 10-15రోజుల వ్యవదిలో 2సార్లు పిచికారి చేయాలని, మిరపలో వేరుకుళ్ళు/ఎండుతెగులు సోకిన ట్లయితే నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి పూర్తిగార్తి తడిచేటట్లు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.




## నేడు విద్యుత్‌కు అంతరాయం

*సత్తుపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:* సత్తుపల్లి ఐపిడిఎస్ సబ్ స్టేషన్ పరిధిలోని సిద్దారం రోడ్ ఫీడర్ మరమ్మతులు మరియు చెట్ల కొమ్మలు తొలగించాల్సి వున్నందున నేడు (బుధవారం) ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని సత్తుపల్లి విద్యుత్ శాఖ ఏఈ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సత్తుపల్లి పట్టణంలోని సిద్దారం రోడ్,వెంకటేశ్వర టాకీస్ రోడ్, ఇమ్మడి ప్రసాద్ రోడ్, లెనిన్ రోడ్, తుమ్మూరు రామారావు రోడ్ ఏరియాలలో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఇ కోరారు.

## లబ్దిదారుల గృహాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

## -క్షుణ్ణంగా సర్టిపికెట్లు పరిశీలన



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 13* తల్లాడలో 15 రోజుల పాటు శిక్షణ నిమిత్తం వచ్చిన ట్రైనీ కలెక్టర్ ఎంఎస్ రాధికగుప్తా మంగళవారం మల్లారం, మిట్టపల్లి, కేవశాపురంలలో కల్యాణలక్ష్మీ లబ్దిదారుల గృహాలను సందర్వించారు. కల్యాణలక్ష్మీ పథకం కోసం దరఖాస్తు చేసుకోగా శిక్షణలో భాగంగా ఆమె స్వయంగా లబ్దిదారుల గృహాలకు వెళ్లి ఆన్‌లైన్ చేసిన కుల ఆదాయ సర్టిఫికెట్లతోపాటు ఆదార్‌కార్డులను క్షుణ్ణంగా పరిశీలించటంతోపాటు అమ్మాయి తల్లిదండ్రులను మీ అమ్మాయి ఏం చేస్తుంది..అల్లుడు ఉద్యోగం చేస్తున్నాడా పెళ్లి సిడిలు ఉన్నాయా పొలం ఎన్ని ఎకరాలు ఉందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సివిల్ సర్వీస్ ఫలితాల్లో ఆలిండియాలో ఆమె 18వ ర్యాంకు సాధించినట్లు తెలిసింది. ఆమె వెంట తాహశీల్దార్ శ్రీలత, గిర్దావర్లు రాదిక, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

## కమలమ్మకు నివాళి



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 13* మండలంలోని అన్నారుగూడెంకు చెందిన పేరసాని కమలమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న తెదెపా మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహనరావు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు నివాళులర్పించిన వారిలో పేరసాని వెంకటయ్య, సత్యనారాయణ, రాజేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*పెనుబల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



లంకపల్లి గ్రామానికి చెందిన తమ చిన్ననాటి మిత్రుడు మానికల కుటుంబరావు కుటుంబానికి తోటి మిత్రులు మంగళవారం రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాక వెంకటేశ్వర్లు, బ్రహ్మం, చందర్‌రావు, సుమంత్, ఫకీర్, మాధవరావు, నాగరాజు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కేటాయించిన ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు

*ప్రభాతవార్త, ఖమ్మం రూరల్*

మద్దులపల్లి మార్కెట్ నిర్మాణానికి సంబంధించి రైతులకు కేటాయించిన ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సుమ మంగళవారం తెలిపారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం రైతుల వద్ద నుంచి భూ సేకరణ చేసిన విషయం విధితమే. రైతుల నుంచి తీసుకున్న పట్టా భూములకు బదులుగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి వారికి కేటాయించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. దానిలో భాగంగానే రైతులకు కేటాయించిన ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు నిర్ణయించినట్లు తెలిపారు.






# మాలల హక్కులకు ఐక్యంగా ఉద్యమించాలి

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*

మండల పరిధిలోని దమ్మాయిగూడెం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో యూనిటీ ఆఫ్ మాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిలకబత్తిని కనకయ్య మాట్లాడుతూ.... గతంలో అనేక ఉద్యమాలు చేసినప్పటికీ మనం కలిసికట్టుగా లేనందున పాలకవర్గాలు అణిచివేతకు గురిచేస్తూ హక్కుల్ని కాలరాసునతన్నారని మాలలంతా ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడి ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఈ నెల 16వ తేదీన దమ్మాయిగూడెంలో నిర్వహించిన యూనిట్ ఆఫ్ మండల మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. మండల మహాసభకు తిరుమలాయపాలెం మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుంచి మాలలంతా అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పాలకవర్గాలకు మాలలంతా ఐక్యతగా ఉండాలని వారికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫ్ మాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందుల ఉపేందర్, గుమ్మడి కనకరాజు, మండల కమిటీ అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ, యూనిట్ మాల పాలేరు నియోజకవర్గం కన్వీనర్ కమటం లక్ష్మణ్, చిలకబత్తిని సురేష్, పల్లి ఉపేందర్, పప్పుల తిరుపయ్య, ఎం వినయ్, బి లక్ష్మణ్, గుమ్మడి నగేష్, చిట్టిమల్ల బద్రి, పప్పుల శ్రీనివాసరావు, కామల్ల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి సొసైటీ సిఇవోను తొలగించండి



*నేలకొండపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

అసమర్దుడైన నేలకొండపలి ్ల పిఏసిఎస్ సిఇవోను వెంటనే తొలగించాలని నేలకొండపల్లి పిఏసిఎస్ సొసైటీ డైరక్టర్, మండల బిజెపి అధ్యక్షుడు మన్నె

కృష్ణారావు డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గం సమావేశం సంఘం అధ్యక్షుడు కోటి సైదారెడ్డి అధ్యక్షతన జరిగింది. సొసైటీలో రుణాల బకాయిలు ఉన్న సభ్యురాలుకు ఎన్వోసి లేకుండా కోఆపరేటివ్ బ్యాంక్ వారు తిరిగి రుణాలు మంజూర్ చేయడమేమిటని సమావేశంలో కొందరు సొసైటీ డైరక్టర్‌లు ఆంధోళన చేసారు. దీని పై నేలకొండపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఇందు మాట్లాడుతూ ఇటీవల డిసిసిబి విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం బ్యాంక్ బ్రాంచ్ ద్వారా మంజూర్ చేస్తున్న అన్ని డైరక్ట్ రుణాలకు ఒక్క సి.కే.సి.సి అగ్రిక్చర్ లోన్‌కు మినహాయించి మిగిలిన అన్ని రుణాలకు నోడ్యూస్ సర్టిఫికెట్ తీసుకోవలసిన పనిలేదని ఆమె చెప్పారు. సొసైటీల రుణాలు పొందిన సభ్యురాలు రుణంకు సంభందించి బాండ్ పేపర్‌లు ఉన్నాయా అని ఆమె సొసైటీ సిబ్బందిని ప్రశ్నించారు. ఈ సమావేశం అనంతర ం, స్దానిక పిఏసిఎస్ డైరక్టర్, మండల బిజెపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ సొసైటీ సిఇవో అసమర్దత వలన కొందరు సభ్యులకు సరైన ఆధారాలు,పత్రాలు లేకుండా గేదెల రుణాలు మంజూర్ చేసారని, వాటిని రికవరీ చేయకపోగా, సదరు సభ్యులు తిరిగి కర్షకమిత్ర పేరుతో మరింతగా బ్యాంక్ ద్వారా రుణాలు పొందుతున్నారని ఆయన ఆరోపించారు. సొసైటీకి సమర్దుడైన సిఇవోను నియమించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల పిఏసిఎస్ వైస్‌చైర్మన్ బండారు సుభాషిణి, సొసైటీ డైరక్టర్‌లు మైసా శంకర్, కనకబండి కనకరాజు, తీగ రమణయ్య, నున్నా అనీల్, కోసూరి సత్యనారాయణ, డిసిసిబి బ్రాంచ్ సూపర్‌వైజర్, సొసైటీ సిఇవో, సిబ్బంది పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు స్థలాల కేటాయింపు

## తొలివిడతగా 60మందికి లబ్ది

*మధిర,డిసెంబర్ 13, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలో చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ చర్యలలో భాగంగా స్దలాల కేటాయింపును మంగళవారం చేపట్టారు. మున్సిపాలిటీ కార్యాలయంను ఆనుకుని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సరిహద్దుగా గత ప్రాంతంలో వీధి వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేసుకునే దిశగా మున్సిల్ అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, తహశీల్దార్ రాంబాబు, మున్సిపల్ మేనేజర్ పి రవీందర్‌కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్, మధిర రూరల్ ఎస్సై నరేష్ తదితరుల సమక్షంలో లబ్దిదారులకు స్దలాలను లాటరీ పద్దతిన కేటాయించారు. ముందుగా 90దుకాణాలను ఏర్పాటు చేసేందుకు వీలుగా స్దలాన్ని క్రమబద్ధీకరించినప్పటికి 4లైన్లుగా ఏర్పాటు చేసిన దుకాణాల సముదాయాల ప్లాన్‌కు దారులు వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 60మంది అర్హులైన లబ్దిదారులకు స్దలాల కేటాయింపు చేపట్టినట్లు



కమిషనర్ తెలిపారు. మధిర పట్టణంలో రహదారుల విస్తరణ స్వచ్ఛభారత్ స్వచ్ఛ మధిర చర్యలలో భాగంగా పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్ పరిధిలో వీధి వ్యాపారుల దుకాణాలు బడ్డికొట్లను తొలగించిన సంగతి తెలిసిందే. మొత్తం 156మంది తొలగించిన జాబితాలో ఉండగా, వీరిలో అర్హులైన లబ్దిదారులను పారదర్శకమైన పద్దతిలో ప్రత్యామ్నాయం కల్పించేందుకు గాను ఎంపిక చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం కేటాయించిన స్దలాల్లో లబ్దిదారుల స్వయంగా దుకాణాలను ఏర్పాటు చేసుకోవచ్చని సూచించడం జరిగిందని ఆమె తెలిపారు. కాగా క్రమ పద్దతిలో దుకానాల ఏర్పాటు ఇతర అంశాలపై త్వరలోనే మరో మారు మున్సిపాలిటీ పాలకవర్గంతో చర్చించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి ఆయన ఆదేవాల మేరకు చర్యలు



చేపట్టడం జరుగుతుందని తెలిసింది. పూర్తి స్దాయిలో తొలగించిన లబ్దిదారులందరికి ప్రత్యామ్నాయం చూపలేదంటూ జాబితాలో చోటు దక్కని పలువురు ఆవేదన వ్యక్తం చేయడం కనిపించింది. కాగా చిరు వ్యాపారుల పక్షాన న్యాయం చేయాలంటూ స్దానిక ఎమ్మెల్యే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ కు సమస్యపై పరిష్కరించాలని గతంలో కోరడం, వామపక్ష పార్టీలు తెలుగుదేశం పార్టీలు, జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ అధికారులకు, పాలకవర్గానికి చేసిన విన్నపాలకు అర్హులైన వారికి ప్రత్యామ్నాయం చూపుతామన్నా మంత్రి పువ్వాడ అజయ్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఇచ్చిన హామీని మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొండితోక లత, జయాకర్, పాలకవర్గం నిలుపుకుంది. స్దలాలు పొందిన చిరు వ్యాపార లబ్దిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం కనిపించింది.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*తిరుమలాయపాలెం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడి మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్దానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని బాలాజీ నగర్‌తండా గ్రామానికి చెందిన భూక్యా వీరన్న (38) తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వివిధ పనుల నిమిత్తం వచ్చి తిరిగి వెలుతుండగా కేజీవీబీ పాఠశాల మార్గంలో బాలాజీ నగర్‌తండాకు ద్విచక్ర వాహనంపై వెలుతున్న భూక్యా వీరన్న ఒక్కసారిగా కోతుల గుంపు రోడ్డుపైకి రావడంతో వాటిని తప్పించబోయి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై కిందపడి తీవ్ర గాయాలు కావడంతో భూక్యా వీరన్న అక్కడికక్కడే ఆయన మతి చెందాడు. మృతుడికి భార్య లింగమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతుడు వీరన్న భార్యకు కుమార్తెలకు చెప్పి బయటకు వెళ్ళి వస్తానని చెప్పిన వీరన్న మార్గమధ్యలో మృతి చెందడంతో ఆ విషయం తెలియక భార్య పిల్లలు ఆయన కోసం ఎదురుచూసి ఆలసిపోయి ఎంతటికి తిరిగి రాకపోవడంతో స్దానికుల ద్వారా తెలుసుకున్న సమాచారం ఒక్కసారిగా ఆ కుటుంబాన్ని కుదిపేసింది. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు

# 21న ఖమ్మంలో బాబు పర్యటన బహిరంగ సభ

*మధిర, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలోలన ప్రత్యామ్నాయ శక్తిగా తిరిగి తెలుగుదేశం పార్టీ నిలువనున్నదని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. మంగళవారం మధిర లో ఆయనతో పాటు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు కాపా కృష్ణమోహన్, కార్యనిర్వహణ కార్యదర్శి కనగాల సాంబశివరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, నాయకులు పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహంచి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాలకు రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలు ల ్పంచారు. అతిథులు మాట్లాడుతూ.... నేటి తెరాస ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ రాచరికపు పాలను కొనసాగిస్తున్నదిన విమర్శించారు.



కేవలం తన కుటుంబ ప్రయోజనాల కోసమే కేసీఆర్ తెలంగాణ ప్రాంత ప్రజల నమ్మకాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. తనపై వస్తున్న విమర్శలను పక్కదారి పట్టించేందుకు కేంద్రంలోని బీజేపీతో కుమ్మకై లోపాయికారి ఎత్తుగడలు వేస్తున్నారని విమర్శించారు. కార్యకర్తలే అండగా పునాదులు చెక్కుచెదరకుండా ఉన్న తెలుగుదేశం పార్టీ తిరిగి రానున్న ఎన్నికల్లో సతానత చాటేందుకు సిద్దమైతుందని వాసిరెడ్డి పేర్కొన్నారు.

ఈ నెల 21న ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ బహిరంగ సభను ఖమ్మంలో నిర్వహించనున్నామని ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయకుడు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి ఈ బహిరంగ సభను విజయవంతం చేయడంతో పాటు మధిర నియోజకవర్గ పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి చంద్రబాబునాయుడు హాజరుకానున్నారని ఈ కార్యక్రమం విజయవంతం అయ్యే దిశగా పార్టీ నాయకులను శ్రేణులను సమాయత్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని 5మండలాల నుండి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు ఈ సమావేశానికి హాజరైయ్యారు. ఈ సమావేశంలో మధిర పట్టణ అద్యక్షులు మల్లాది హన్మంతరావు, కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన చెరుకూరి కృష్ణారావు, రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్‌బాబులతో పాటు పలువురు నాయకలు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలి

**తొలిమెట్టు కార్యక్రమంలో**

**జిల్లా కలెక్టర్ గౌతమ్**

***బోనకల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :***

విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బోనకల్ రైతు వేదికలో మండల విద్యాధికారులు తొలి మెట్టు నోడల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో



మంగళవారం తొలిమెట్టు కార్యక్రమంపై కలెక్టర్ మధిర నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలతో పాటు తరగతికి సంబందించిన అభ్యాసన ఫలితాలు సాదించేలా కృషి చేయాలని అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలు, అక్షరాలను గుర్తించడం, పదాలు చదవడం, బేసిక్ మ్యాథ్స్‌పై పట్టు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక పిల్లవాడు చక్కగా చదువుకోవాలని, రాయాలని



అదే విధంగా బేసిక్ మ్యాథ్స్ తెలిసేలా ఈ కార్యక్రమ కార్యచరణ చేయాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రాథమిక అభ్యసన వైపు తీసుకువెళ్ళాలని కలెక్టర్ సూచించారు. స్వల్ప కాలిక లక్ష్యాలను ఏర్పరచుకొని గత నవంబర్ మాసం వరకు నిర్దేశించిన లక్ష్య సాధన, సాధనకు చేపట్టిన చర్యల గురించి ప్రధానోపాధ్యాయులు తదితర ఇన్‌పుట్‌లన్ని ఉన్నట్లు ఫలితం రావాలని ఆయన అన్నారు. రెగ్యులర్ తరగతులతోనే తొలిమెట్టు కార్యక్రమం అమలు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు కార్యోన్ముఖులు అయితే సాధన ఏ మాత్రం లక్ష్యం మేరకు ప్రగతి సాధనకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎస్ సత్యనారాయణ, మండల విద్యాధికారులు వై ప్రభాకర్, ఎం శ్యాంసన్, రామాచారి, ఎస్ఓ రామకృష్ణ, ఏఎంవో రవికుమార్, తొలిమెట్టు నోడల్ అధికారులు, మధిర నియోజకవర్గంలోని ప్రాథమిక, ప్రాథమికోనసనత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సమస్యలపై మంత్రిని కలిసిన బీసీ సంఘం నాయకులు

***బూర్గంపహాడ్ ప్రభాతవార్త:***

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామంలో ఉన్న తుమ్మల ఎత్తిపోతుల పథకం మోటార్లు చెడిపోవడం వల్ల 3 సంవత్సరాలుగా రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఆ సమస్య తీర్చమని బీసీ సంఘం తరపున ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు టిఆర్ చందర్, జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు, ఉపాధ్యక్షుడు మెండే చంద్రశేఖర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ మోడల్‌తోనే దేశానికి మేలు

**-దేశానికి కేసీఆర్**

**నాయకత్వం అవసరం**

**ప్రభుత్వ విప్, పినపాక**

**ఎమ్మెల్యే రేగా కాంతారావు**



***మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13:***

దేశానికి సీఎం కేసీఆర్ నాయకత్వం అవసరమని తెలంగాణ మోడల్‌తోనే దేశానికి మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం న్యూఢిల్లీలో కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభానికి సిద్దంగా ఉన్న బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా "ప్రభాతవార్త"తో మాట్లాడారు. దేశ రాజకీయాల్లో కీలక మలుపుకు పునాదిపడిందని, తెలంగాణ వేదికగా భవితవని సమగ్ర సమ్మేళిత అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్‌తో మరో ప్రస్థానం మొదలైందన్నారు. అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదం భారత రాష్ట్ర సమితి నినాదం అన్నారు. భారత రాజకీయ యావనికపై కొత్త ధృవతార వెలిసిందన్నారు. కొత్త జాతీయ పార్టీ ఏర్పాటైందన్నారు. 21 యేళ్ల అనుభవం, 60 లక్షల మంది సుశిక్షితులైన సైనికులు కలిసి దేశం కోసం నడుం బిగించిందన్నారు. ఏవిధంగానైతే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామో అదే విధంగా దేశాన్ని బాగుచేసుకునేందుకు సీఎం కేసీఆర్ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే అన్నారు. యావత్ జాతిని ఏకం చేసి దేశానికి ముందుకు తీసుకెళ్లే నాయకుడు కేసీఆర్ మాత్రమేనని, సీఎం కేసీఆర్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.

# రైల్వే క్రాసింగ్‌కు రూ. 67కోట్లు డిపాజిట్

**కెనాల్‌పై రైల్వే బ్రిడ్జిల**

**నిర్మాణానికి చర్యలు**

**రైల్వే రీజినల్ మేనేజర్‌తో**

**ఇరిగేషన్ అధికారుల చర్చలు**



***ఖమ్మం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :***

ఇరిగేషన్ కెనాలపై రైల్వే బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 67కోట్లు డిపాజిట్ చేసినట్లు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ బి శంకర్‌నాయక్ తెలిపారు. సికింద్రాబాద్ సౌత్‌జోన్ రైల్వే రిజినల్ మేనేజర్ అభయ కుమార్‌గుప్తా ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా రైల్వే కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. డోర్నకల్ నుంచి మణుగూరు వెళ్ళే మార్గంలో పోచారం గ్రామం సమీపంలో అదే విధంగా చాట్ల మండలం బుద్దారం సమీపంలో 2రైల్వే బ్రిడ్జిలా నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్ శంకర్‌నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ బ్రిడ్జిల నిర్మాణానిక అవసరమైన నిదులను ఇప్పటికి డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు. 346561కిలోమీటర్ 37-559కిలోమీటర్ మైలురాయి వద్ద కెనాల్‌పై పై ఓవర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. రైల్వే రీజినల్ మేనేజర్ ఏకే గుప్తా స్పందిస్తూ వచ్చే సంవత్సరంలోగా పనులు పూర్తి చేస్తామని, ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. సంబంధిత ఏజన్సీలకు సనులు దక్కిన వెంటనే నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 14వ ఫ్యాకేజీ కింద ఈ పనులు జరగనున్నాయి. రైల్వే రీజినల్ మేనేజర్‌ను కలిసిన వారిలో ఇరగేషన్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్ శంకర్‌నాయక్, ఎస్ఇ నర్సింగరావు, ఈఈ శ్రీనివాసచార్యులు, డీఈలు కిషోర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



